Reg. No. 1118 విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 2-6-43 No. 52

యుద్ధంలో జపానునష్టాలు

ఆస్ట్రేలియా మంత్రి వివరణ

మెల్బోర్న్, జూన్ 1:—

జపాను యుద్ధములో చేకినప్పటినుండి ఎంత నష్టపడెనో ఆస్ట్రేలియా విమానశాఖా మాత్యులను డ్రేక్స్‌ఫోర్డు గారు నేడు చేసిన ప్రకటనవల్ల తెలియుచున్నది.

విమాన నౌకానష్టములు

1100 జపాను విమానములు కూలెను. 480 జపాను విమానములు దెబ్బతిన్నవి. 892 జపాను విమానములు కూలియుండునని అనుమానించుటకు వీలుకలదు.

2224600 టన్నుల బరువుగల నావలను 446 ఇంటిని జపాను కోల్పోయెను. వీటిలో మూడువందలు, సరకులు మోసికొని పోవు నావలు. 25, పెట్రోలు మోసికొని పోవునవి. మిగతవి యుద్ధనావలు. యుద్ధనావలలో రెండు, బాటిల్‌షిప్పు అనగా చాలా పెద్దవి అరు, విమానములను మోసికొనిపోవునవి. తొమ్మిది పెద్దపైజు క్రూయిజర్లు, ఎనిమిది చిన్న క్రూయిజర్లు, 70 డిస్ట్రాయర్లు, 25 జాలాంతర్గాములు.

జపాను బలము

ఆస్ట్రేలియా చుట్టునున్న దీవులలో నౌకాశ్రయములను విమానాశ్రయములను సైనికస్థావరములను జపాను విశేషముగా నిర్మించి అచ్చట సేనలను నౌకాదళములను విమానదళములను విశేషముగా చేర్చెను. ఆస్ట్రేలియాపైకి విజృంభించుటకు అని సిద్ధముగా నున్నవి. కనుక ఆస్ట్రేలియా కపాయము సన్నిహితముగానే యున్నదనియు ఏమరుపాటులేకుండ ఆస్ట్రేలియా ఎప్పుడూ మెలకువతో నుండవలెననియు డ్రేక్‌ఫోర్డుగారు హెచ్చరించిరి. చుట్టుప్రక్కదీవులలో శత్రువు తనబలమును విపరీతముగా వృద్ధిచేసికొనకుండ నివారింపజాలకపోవుటవల్ల, ఆస్ట్రేలియాపైన అచ్చటి శత్రుబలములు మాటిమాటికి సంక్రమించుటకు వీలుకలుగును. ఒక వేళ ఆస్ట్రేలియాపైకి మొట్టమొదటి సారి వచ్చుపోటును ఆపి, శత్రుసేనను మట్లించగలిగినను మరల ఆ దీవులనుండి క్రొత్తసేనలు వచ్చిపడుటకు వీలుండునని డ్రేక్స్‌ఫోర్డుగారి అభిప్రాయము.

మిత్రమండలి కార్యక్షమం

"క్రమేపి జపానును నాశనమైపులమిత్రసేనలు చుట్టివేసి దిగ్బంధన మేర్పరచగలవు. అప్పుడు ఆస్ట్రేలియాకు భయముతీరును. అంతవరకు ఆస్ట్రేలియా తన స్వశక్తిపైన ఆధారపడి శత్రువును ఎదిరించవలెను.

"యుద్ధసామగ్రి మా దేశమునకు బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు రెండును పంపుచున్నవి. ఇంకను ఎక్కువ విమానములను యుద్ధసామగ్రిని పంపుటకు గూడ వాగ్దానముచేసెను. వీటిని ఉపయోగించి జపాను అంతిమ అపజయమున కిప్పటినుండి పునాదులు వేయగలము." అని డ్రేక్స్‌ఫోర్డుగారు వివరించిరి. జపానుకు అపజయము నిశ్చయమనిరి.

అమెరికను జలాంతర్గాముల ఘనకార్యం

జపానుతో యుద్ధమారంభమైనప్పటి నుండి అమెరికను జలాంతర్గాములు 169 జపానునావలను ముంచెనియు. మరి 27 కూడ మునిగియుండవచ్చుననియు, మరి 46 నావలను ఈ జలాంతర్గాములపాడుచేసినవనియు అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళశాఖవారు చేసిన ప్రకటన తెలుపుచున్నది. నిన్న 7 నావలు అమెరికను జలాంతర్గాములచే ముంచబడినట్లు కూడ ఆప్రకటనలో కలదు. ఈ ఏడింటిలో ఒకటి పెట్రోలు మోసికొనిపోవుటకు పనికివచ్చు నావ.

బర్మా యుద్ధం

ఇండియా సరిహద్దులో శత్రుసేన

తీవ్రనష్టమునకు గురియైనది

న్యూఢిల్లీ, జూన్ 1:—

"కాలిమియోనును పోర్టువైటుకును మధ్యనున్న ప్రదేశములో స్థావరము లేర్పరచుకొన్న జపాను సైనికదళములతో పోరి, కడచిన 10 రోజులలో విశేషనష్టము కలిగించితిమి. కాలిమియోనుండి పోర్టువైటువీధిగా జపానుసేన షికాంకండలలోని పెడ్డములోనికి త్రోసికొనిరాజాచుచున్నది. ఈ 10 రోజులలో మిత్రసేనకు కలిగిన నష్టము స్వల్పము." అని ఇండియా సైనికాధికారవర్గము ప్రకటించెను.

కాలిమియో ఫోర్టువైటులమధ్య శత్రుస్థావరములపై నిన్న మిత్రవిమానములు తమ ఆగ్రహమునంతటిని వెలిగ్రక్కెను.

ప్రపంచ ఆహారసమస్య

కొరతఅనేదిలేకుండాచూడాలి

లండను, జూన్ 1:—

హాట్‌స్ప్రింగ్స్, వర్జీనియాలో మిత్రరాజ్యాల ఆహారసమావేశంలో ప్రపంచంలో కొరత అనేదిలేకుండా చెయ్యాలని ఏడు విషయాలుగల ఒక విధానాన్ని ఆమోదించారు.

ప్రపంచంలో చాలాచోట్ల ఆహారసంపత్తి కొరతపడటం, తగినంత లభింపక పోవటం సంభవిస్తోందని, సమావేశ ప్రతినిధులు గమనించాలి. ప్రజలకు పుష్టినిచ్చే పదార్థాలు లభించేట్లు చెయ్యాలని తీర్మానించుచున్నారు.

శాశ్వతాలిక కమిషను నొకదానిని సభవారు నియమించారు.

జపానుకు తగినంత నౌకాబలం లేదు

న్యూజీలాండులో మిత్రమండలి సేనాని అభిప్రాయం

వెలింగటను, జూన్ 1:—

న్యూజీలాండు ప్రాంతమున మిత్రబలములకు సహాయ సర్వసేనానిగానున్న విల్కిన్సను గారును జపాను సేనలు క్రమముగా జపానుకంకకు వెనుకకు తరిమివేయబడునని చెప్పిరి. ఆస్ట్రేలియా న్యూజీలాండులలోని మిత్రబలముల ముఖ్య పరస్పర సహాయసహకారములకు గొప్పఏర్పాట్లు చేయబడినవనిరి.

"జపానుకు కొన్ని పెద్ద లోటులు లేకపోలేదు. చాలినన్ని నావలు ఆ దేశమునకు లేవు. యుద్ధ ప్రారంభసమయమున కూడ ఎక్కువనావలు లేకుండెను. ఆ తర్వాత చాలానావలు నష్టపడెను. ఈ నష్టపడిన నావలు, జపాను, యుద్ధములో పట్టుకొన్న నావలకంటె చాలా ఎక్కువ.

జపానుకున్న జలాంతర్గాములు 50

జపానుకు ఎన్నో జలాంతర్గాములున్నట్లనుకొనుచున్నారు కాని ఏభై అరవైకన్న ఎక్కువ లేవు. ఇటీవల రాబాలులో కొన్ని జలాంతర్గాములను జపాను నిలిపినట్లున్నది" అని విల్కిన్సనుగారు శత్రుబలమును గురించి చర్చించుచు చెప్పిరి.

యుద్ధానంతరం ఆకలిబాధనుంచి తప్పించటానికి పొదుపుగా వాడుకోవటం, సప్లయి పంపకాల హెచ్చింపు, అగత్యమునీ, కొనుగోలు శక్తిని హెచ్చించటానికి పొదుపుగ ప్రోత్సహించాలనీ, దీనికి అంతర్జాతీయ సహకారం అవసరమనీ తీర్మానించారు. ఇందుకు ఇతర సమస్యలన్నీ పరిష్కారం అయ్యేదాకా కూర్చోవలసిన అగత్యంగూడా లేదని సభవారు తీర్మానించారు.

ప్రభుత్వ ఆరోపణలకు వర్తకుల జవాబు

విదేశాలకు ఎగుమతి, సైనికావసరాలకు కొనుగోలువల్ల ఈ స్థితి ఏర్పడింది

బొంబాయి, జూన్ 1:—

స్టాండర్డుక్లాతు తయారువిషయమై ఒక సమాలోచన మండలి బొంబాయిలో సమావేశమై యున్నది. ఆ సమావేశానికి యావద్భారతదేశమునుండి బట్టల నేతపరిశ్రమకు సంబంధించిన వ్యాపార ప్రతినిధులు బొంబాయికి వచ్చియున్నారు. వీరందరును కలిసి ఒక ప్రకటన చేసిరి. ఆ ప్రకటనలో యీ క్రింది విషయములను వివరించిరి:—

దేశంలో బట్టలధర హెచ్చుటకు మిల్లు ఖాతాందులే కారణభూతులని వాదించి యావత్తు బాధ్యతను వారికే అంటగట్టుటకు వీలులేదు. అందుకు ముఖ్య కారణమేమనగా, 1942 సం॥ లో యీ దేశం నుంచి అత్యధికంగా బట్టలు బయటి రాజ్యాలకు ఎగుమతి చేయబడెను. అంతేగాక దేశమధ్యంలోని సైనికావసరములకు గవర్నమెంటువారు తయారైన వస్త్రములను కొనుచున్నారు. అందువల్ల దేశంలోని ప్రజల వినియోగానికి 180 కోట్ల గజముల గుడ్డ మాత్రమే మిగులుచున్నది.

ఎగుమతులు

బట్టల ధరలను తగ్గించే సాధనోపాయములను గూర్చి యీ దేశంలోని బట్టల నేత పరిశ్రమకు సంబంధించిన వర్తక ప్రతినిధులు నేటి సాయంకాలం బొంబాయిలో సమావేశమై సమాలోచించిరి. ప్రస్తుతం బట్టల ధర యింత విపరీతంగా ఎందుకు హెచ్చిందో ప్రజలు గ్రహించాలి. ఇతర దేశాలకు యీ దేశంనుంచి విపరీతంగా బట్టలసరకు రవాణా చేయబడుచుండుటవల్ల అట్టి ఎగుమతిని కొంతవరకు గవర్నమెంటువారు నిషేధించవలెనని 1941 సం॥రం సెప్టెంబరు మాసంలో మేము ఇండియా గవర్నమెంటును కోరియుంటిమి. దేశంలో ప్రజలకు కావలసినగుడ్డ కొంత మిగులవలసి యున్నది గనుక రవాణా తగ్గించవలెను. కాని గవర్నమెంటువారు మాటాట లక్ష్యంచేయక ఇంకా ఎక్కువ రవాణా చేయసాగిరి.

యుద్ధానికిపూర్వం బర్మాకు చేయబడే రవాణా మిరహాగా 10 కోట్ల గజాలగుడ్డ రవాణా చేయబడుతూ ఉండేది. 1942 సం॥ లో యీదేశంనుంచి 100 కోట్ల గజాలగుడ్డ రవాణా చేయబడినది. ప్రజలకు చవుకరకపు బట్టను సప్లయి చేయవలసిన బాధ్యత మిల్లు యజమానులయం దున్నదనియు ప్రజలనే ఆక్రమించుకొని యీబట్టలమిల్లుల వ్యాపారం వృద్ధిచెందినదనియు మిల్లు యజమానులు ప్రతినిధులు నిర్ణయించారు. అట్టి నిర్ణయము చేసిన పిమ్మట స్టాండర్డుక్లాతు (చౌకబట్ట)ను దేశమంతటను ప్రజలకు సప్లయి చేయుట కొకప్రణాళికను తయారుచేసి, యీ ప్రణాళికను అమలుపరచుటకు గవర్నమెంటువారు పూనుకోవలె నని కోరియుంటిమి. కాని గవర్నమెంటువారు అందుకు పూనుకొనలేదు. 1942 సం॥ జూనుమాసంలో ఇంకా ధరలు పెరుగుట కారంభించెను. తిరిగి మా ప్రతినిధి ఇండియా గవర్నమెంటుకు వ్రాసెను.

1943 సం॥ లో

ఈ 1943 సం॥లో 480 కోట్లగజాల గుడ్డ తయారు అగునని అంచనా వేయబడినది. రవాణాకు, సైనికావసరములకు కావలసినది పోగా 360 కోట్ల గజాల గుడ్డ దేశములోని ప్రజలకు మిగులుకుంది అనగా 1942 సం॥లో ప్రజావినియోగార్థము ప్రత్యేకింపబడిన మొత్తము గుడ్డకు రెట్టింపు గుడ్డ యీ సంవత్సరము లభించును. ప్రజలకు కావలసిన వస్త్రముల ధర తగ్గించుటకు మిల్లు యజమానులు తోడ్పడుటకు సిద్ధముగా ఉన్నారు. మిల్లు యజమానులు సూచించిన పద్ధతులను గవర్నమెంటువారు అనుసరిస్తే బట్టల ధర చాలా తగ్గుతుంది. నూలు ధర కూడా తగ్గుతుంది. కాబట్టి బట్టల మిల్లు యజమానులే యీ బట్టల ధర హెచ్చించి విపరీత లాభములను గడిస్తున్నారనిన్నీ గడించిన లాభాలలో అయిదింట నాలుగువంతులు గవర్నమెంటుకు ఆదాయపుపన్నుక్రింద చెల్లిస్తూ ప్రజల సొమ్మును లాగి ప్రభుత్వానికి పన్నులక్రింద జమకట్టి ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారనిన్నీ ప్రజలు తలంపకూడదు.

ప్రభుత్వ విధానవివరణ

గవర్నమెంటువారు బట్టల విషయంలోను, నూలువిషయంలోను ధరలను, సప్లయిని కంట్రోలుచేయుటకు ఏ విధమైన ఏర్పాట్లు చేయదలంచియున్నారో నేపరిశ్రమ సలహాసంఘము యెదుట ఉపన్యసించును.

ఇండియా ప్రభుత్వం సివిలు సప్లైశాఖ కార్యదర్శి హైదరీ గారిట్లు చెప్పిరి:—

బట్టలకు నూలుకు ధరలను కంట్రోలు చేయుటకు తగిన సిబ్బందిని వ్యవహార చక్రమును ఏర్పాటు చేసినతోడనే అవకాశ గవర్నమెంటు పూనుకొనును. అట్టిఏర్పాట్లు ప్రజలకున్ను మిల్లుల ఆసాములకున్ను సంతృప్తికరంగా ఉండగలవని నా నమ్మకం. ఇండియాకుసమీపంగా పొరుగునఉన్న రాజ్యాలకు అనగా సూయజు కాల్వకు దక్షిణంగానున్న తూర్పుగాను ఉన్న రాజ్యాలకు బట్టల సప్లయిలేక ఆ రాజ్యాలలో వస్త్రముల కరవుగాఉంది. కనుక ఆ రాజ్యాలకు ఇండియానుంచి తగినంతగుడ్డ సప్లయి చెయ్యాలి. మనమెంతధరకు సప్లయిచేసినా, ఆ రాజ్యాలవారు కొనేటట్లుగా వున్నారు.

బట్టలకంట్రోలు విషయంలో మిల్లుయజమానులతో సంప్రతిస్తున్నాము. వారి అభిప్రాయాలన్నీ సమగ్రంగా వారు చర్చించి మాకు నివేదించినపిమ్మట గవర్నమెంటు ఏమిచేయదలచియున్నారో వారికి గవర్నమెంటువారు తెలియజేయగలరు. అందుకు తగిన తరుణం వచ్చినప్పుడు తెలియజేయగలరు.

రెండు ముఖ్యాంశాలు

ఈ కంట్రోలు విషయంలో రెండు ముఖ్యాంశములు కలవు.

(1) ఒక నిర్ణీత ప్రమాణంలో నిర్ణీత రకముల గుడ్డ తయారుకావాలి.

(2) బట్టకు నూలుకు ధరలు ఎంతవరకు ఉండవచ్చునో గరిష్ఠప్రమాణం నిర్ణయించాలి.

మిల్లులకు కావలసిన సామగ్రులు

బట్టల మిల్లులకు నేలబొగ్గుకావాలి. మిల్లులకు కావలసిన యంత్రభాగములు ఏవైనా సప్లయికావాలి. ప్రత్తిసప్లయి కావాలి. ఈ వస్తువుల విషయములో కొంత కంట్రోలు యీవరకే ఏర్పాటు చేయబడెను.

ఈ కంట్రోలు యావత్తు లెక్కటయిలు కమీషనరుయొక్కయు, అసిస్టెంటు లెక్కటయిలు కమీషనరుయొక్క ఆజమాయిషీ క్రింద ఉండును.

సలహాసంఘం

వీరికి బట్ట మిల్లుయజమానుల తరఫున కొందరు సలహాదారులు ఉంటారు. యీస్టు ఇండియా కొటను అసోసియేషను, చేనుగుల నేత సంఘము, కార్మిక సంఘము వగైరా సంఘముల ప్రతినిధులు కూడా యీ సలహాదారుల వర్గములో ఉంటారు. ఈ సలహాదారుల సంఘములో 20 నుండికి మించి ఉండరు.

చౌకబట్ట ఏ రకముగా తయారు కావలెనో దాని ధర ప్రమాణము ఎంత ఉండవలెనో యీ సలహాసంఘము నిర్ణయిస్తుంది.

మిలిటరీకి కావలసిన బట్టల రకములలో కూడా యీ సలహాసంఘము సలహాలు యిచ్చును. సన్నని నూలు తయారుచేసే మిల్లుల విషయమై కూడా ఆలోచించును.

ఆయా విషయాలకు సంబంధించిన ప్రవీణులతో కూడిన కమిటీలను లెక్కటయిలు కమీషనరు నియమించగలడు.

ఉత్పత్తి అధికం చేయడం

రోజు 1 కి మూడు మూతాల కార్మికులు వంతులు ప్రకారంగా మారుతూ మిల్లులో పనిచెయ్యాలి. వారంలో 7 రోజులున్ను మిల్లులు పనిచెయ్యాలి ఒక్కొక్కముతా రోజూ 7½ గంటలకాలం పనిచేయవచ్చు.

తయారుచేసే గుడ్డలో అనేక రకాలు లేకుండా కొలది రకాలగుడ్డనే నిర్ణయించి తయారు చేయించాలి. మిల్లు ధర ఎంత? చిల్లర వ్యాపారస్థుని అమ్మకం వెల ఎంత? వీటిని నిర్ణయించాలి. మధ్యదళారీలు హెచ్చులాభాలు తీసికొనకుండా బట్ట ధర బట్టమీదనే ముద్రించాలి. చిల్లరధరకు, మిల్లు ధరకు ఉండే వ్యత్యాసం మధ్యవర్తులు లాభానికి తగినంత ఉండాలి.

ప్రత్తి ధరలు

ప్రత్తిధరలు విశేషంగా హెచ్చుతగ్గులు లేకుండా ఉంటూ ఉండాలి. ప్రత్తివ్యాపారానికి కొన్ని కట్టుదిట్టములు అమలుపరచబడినవి. ప్రత్తి విషయంలో రూ 550 లకు మించిన ధరకు గవర్నమెంటువారి సివిలు సప్లయిల డిపార్టుమెంటువారు బేరం యివ్వకూడదని ఉత్తరువు జారీ చేసారు. జారీల్లా కంట్రాక్టు ధరఅయిన రూ 550/ లకు మించి మిల్లు ఆసాములు కొనరాదని గవర్నమెంటు హెచ్చరించారు. ఎవరివద్ద ప్రత్తి నిల్వఉన్నప్పటికీ రూ 550/ లధరకు ఆ ప్రత్తిని గవర్నమెంటువారు కొనుటకు అధికారం కలిగియున్నారు.

నరకునిల్వ

ఏ వర్తకుడున్ను తనవద్ద ఒక నిర్ణీత ప్రమాణంకంటె ఎక్కువ బట్టలసరకునునిల్వయుంచుకొనరాదు. ఏగుడ్డ ఏ రేటిది మిల్లులో తయారైనదో, ఆ రేటిదికూడా ఆగుడ్డమీదనే ముద్రించవలెనని మిల్లు యజమానులసంఘము వారు సూచించియుండిరి. ఇప్పుడు వర్తకులవద్ద నిల్వవున్న గుడ్డల సరకు యావత్తు చిల్లర అమ్మకమునకు వ్యాపార రంగంలోకి తీసికొని రావాలి.

చౌకబట్ట

చౌకబట్టను ఏవో కొన్ని రకాలలోనే తయారుచేయదలంచితిమి. ఇంతవరకున్ను యీ చౌకబట్ట సమృద్ధిగా తయారుకావడం లేదు.

ఈ చౌకబట్ట బ్రిటిషు ఇండియాకున్ను స్వదేశసంస్థానములకున్ను సప్లయి చేయబడును. ఈ చౌకబట్టలోకు మిల్లునుండి వర్తకులకు ఏ ధరకు సప్లయి చేయబడునో ఆధర రూపాయకు 0-1-0 వంతు వెల హెచ్చింపబడి చిల్లరగా అమ్మబడును.

ప్రతిరాష్ట్రానికి ప్రతి స్వదేశసంస్థానమునకు యీ చౌకబట్ట సప్లయి చేయబడును. మిల్లుధరకు పైన నూటికి 1¾ వంతు చొ॥న ధర హెచ్చించి ఆయారాష్ట్రాలకు సంస్థానములకు సప్లయి చేయబడును. ఆయాసంస్థానప్రభుత్వములు గాని రాష్ట్రీయ ప్రభుత్వములుగాని నూటికి మరొక 4½ వంతు చొ॥ మిల్లు రేటుమీద హెచ్చించవలసి యుంటుంది. ఆరీతిగా వచ్చించి అమ్మితే మిల్లురేటుకు రూపాయకు 0-1-0 చొ॥ చిల్లరఅమ్మకం ఖరీదు లెక్కలేలును.

దేశమంతటను ఒక్కటేధరకు అమ్మబడును. ముఖ్యమైన రైలుస్టేషనుల కన్నింటికి సరకు రవాణాచేయ 12 మాసాలలో 200 కోట్ల గజముల చౌకగుడ్డను తయారు చేస్తే చాలదు, అని గ్రహింపబడెను. కాబట్టి హెచ్చుగా బట్ట తయారుకావాలి, నూలు తయారుకావాలి.

చేమగ్గములమీద బట్టలు నేసేవాడు నూలుకొని బట్టలునేసి అమ్మును గనుక, వారికి ఏవెలకు నూలు సప్లయిచేసే చేమగ్గం గుడ్డను సరసమైన వెలకు అమ్ముకోగలరో గమనించి నూలుధర నిర్ణయించాలి.

జపానుసేనకు దిగ్బంధన

యాంగ్జీలో చైనా విజయాలు

చుంకింగు, జూన్ 1:—

చైనాలో హూనాపేరాష్ట్రంలో యాంగ్జీనదీతీరమున గల ఇచాంగు దగ్గరనుండి పడమరగా చైనా ముఖ్యపట్టణమగు చుంకింగుకు పోజూచు జపాను ప్రయత్నమునకు తీవ్రనిరోధమేర్పడినది.

లక్ష జపానుసేనకు దుస్థితి

ఇచాంగు ప్రదేశమున 6 డివిజనుల శత్రుసేన అనగా సుమారు లక్షసేన చుట్టుముట్టబడిన సంగతి తెలుపుటకై చైనా సైనికాధికారవర్గము వారొక ప్రత్యేకప్రకటన వెలువరచిరి.

శత్రువిమానవిధ్వంసం

ఇచ్చట చైనీయ విమానములును అమెరికను విమానములును కలసి శత్రువిమానములను నాశనముచేయుటచేత ఇచ్చట ఆకాశము శత్రువిమాన రహితముగా నున్నది.

చైనావారి ఎదురుదాడులు

హూపేలో చైనీయుల సేనలు యాంగ్జీనదీతీరమున గొప్ప తిరుగుదాడులు సాగించుచున్నవి. శత్రుసైన్యముయొక్క మధ్యభాగమును వామభాగమును తూర్పుగాపోయి ఇచాంగుకు దక్షిణమునున్న చాంగ్యాంగు వద్ద కలిసి ఆ పట్టణమును పట్టుకొన జూచుచున్నవి. యాంగ్యాంగు కనుమవద్ద చైనాసైన్యముయొక్క మధ్యభాగమునకు కొద్దిరోజుల క్రింద చేకూరిన విజయము దాని శక్త్యుత్సాహములను అతిశయింపజేసెను.

చైనావారి లక్ష్యము చాంగ్యాంగు

చాంగ్యాంగు జపానువారి పట్టునుండి జారిపోవుటకు ఎక్కువ కాలము పట్టదనియే తోచుచున్నది. చాంగ్యాంగు పట్టణ సరిహద్దుల వద్దకు అప్పుడే కొంత చైనాసేన చేరినట్లు చైనీయుల ప్రకటనలో కలదు. ఎదుట నుండి చైనాసేనల పోటును వెనుక విమానముల పోటును జపానుసేనకు దుస్సహముగా నున్నవి.

హూనానులో చైనీయుల విజృంభణమునకు కారణము

హూనాను రాష్ట్రములో చైనాసేనలు ఎక్కువగా విజృంభించుటలో ఉద్దేశ్యము కూడ హూపేలో యాంగ్జీ ప్రదేశము నుండి జపానువారి దృష్టమల్లించి అచ్చటతమ పని నిర్విఘ్నముగా కొనసాగించటయే.

హూనానులో టంటింగు సరోవరము దగ్గర యుద్ధము జరుగుచున్న ప్రదేశమున గూడ మిత్రవిమానములు సంరంభించి యోయానుమీద బాంబులు వేసెను. అందువల్ల శత్రువుకు విపరీతమగు నష్టము కలిగినది.

జపాను ప్రకటన

యాంగ్జీప్రాంతమున ఇచాంగుకు పడమరగా పాపాకొండలలో స్థిరపడియున్న చైనాసేనతో పోరు జరుగుచున్నట్లును ఇచాంగుకు 25 మైళ్ల పడమర పావోటింగ్హూ పట్టణమును, యాంగ్జీనదికి ఉపనదియగు టాన్యాహోనది ఒడ్డునున్న చౌఫీయాళో యును తమ వశమైనట్లు జపాను సైనికాధికారవర్గము వెలువరచిన ప్రకటనలో నున్నది.

చైనానుంచి జపానువైదెబ్బ?

యాంగ్జీప్రదేశమున చైనీయ అమెరికను విమానముల అద్భుత విజయమును, చైనాలో సైనికసలహాదారులుగానున్న అమెరికను ప్రముఖులగు ప్లిల్వెలుగారు అర్థాంతరంగా బ్రిటనుకు వచ్చి బ్రిటిషుసేనానులతో మాట్లాడుటయు చూడగా చైనానుండి జపానుపైకి మిత్రమండలి దెబ్బతీయు సూచన కనుపించుచున్నది. "జపానును సమ్మెటపోట్లకు గురిచేయుటకు ప్లిల్వెలుగారి రహస్య మంత్రాలోచన" అని న్యూస్‌క్రానికల్ అను లండను పత్రిక నేడు ప్రధానశీర్షికపెట్టెను. ప్లిల్వెలుగారికి చైనీయులభిమానం బాగా వచ్చును. కష్టసమయములందు వారిధైర్యము నిరుపమానము.

హిట్లరు కోరిక

హంగేరి రిజెంటు తిరస్కారము

లండను, జూన్ 1:—

జర్మనీపక్షమున రష్యావారితో యుద్ధం చెయ్యడానికి మరియొక హంగరీ సేనను రష్యాకు పంపవలెనని హిట్లరు హంగరీ రిజెంటుహోర్తిగారికి ఉత్తరువు పంపాడు. హోర్తిగారు యీ వుత్తరువును తిరస్కరించారు. దీనినిగురించి లండనుడెయిలీమెయిలు పత్రికలోను; టైమ్సుపత్రికలోను విమర్శలు వెలువడెను.

హిట్లరు తప్పకుండా వోడిపోతాడని హంగరీవారు కూడా యిపుడు తెలుసుకొని గలిగారని దీనివల్ల తెలుస్తున్నది. అని డెయిలీ మెయిలు సైనికవిలేఖరి వ్రాశాడు.

హిట్లరు వోడిపోవడం నిశ్చయమని హంగరీవారు కూడా యిప్పుడు నిర్ధారణగా తెలుసుకొని గలిగారు. అందువల్ల హంగరీ దేశంలో ప్రభుత్వంవారు తమ పద్ధతిలో మార్పులను చేస్తున్నారు. అని లండను టైమ్సు పత్రిక వ్రాసింది.

జోసఫ్ దేవిసుగారు

న్యూయార్కు, జూన్ 1:—

మార్షలు స్టాలిన్ నుండి రూజవెల్టు అధ్యక్షునికి లేఖ దెస్తున్న జోసఫు దేవిసుగారు మాస్కో నుండి తిరిగి వస్తూ అలాస్కాలో గస్టేపో బ్యాంక్సులో దిగారు.

ఐ. సి. యస్. ఉద్యోగి అరెస్టు

లఖ్నో, జూన్ 1:—

సంయుక్తరాష్ట్రప్రభుత్వ స్థానికశాఖ కార్యదర్శియగు శ్రీ బి. బి. సింగు ఐ. సి. యస్. గారు పినలుకోడు 302/201 సెక్షనులక్రింద అరెస్టుచేయబడిరి. ఈ సెక్షనులు రాజద్రోహాపరాధాన్ని సూచించునవి.

చేనేతకు నూలు సప్లై

నూలువిక్రయం పానెలురేటుకు జరగడంలేదు

ప్రభుత్వానికి చేనేత పారిశ్రామికసంఘం విజ్ఞప్తి

తేపల్లె, మే 30:—

చెన్నరాష్ట్రి చేనేతపారిశ్రామికుల సంఘంవారు మద్రాసు ప్రభుత్వమువారికి కింద్రుమగా ఒక మెమోరాండంను అందజేసియున్నారు:—

"మద్రాసుప్రభుత్వంవారు యీ రాష్ట్రములో మిల్లు స్టాండర్డుబట్టను ప్రవేశపెట్టుటకు నిర్ణయించినందులకు రాష్ట్రసంఘమువారు విచారిస్తున్నారు. కాని చేతిమగ్గాలపై చౌకబట్ట తయారుచేయుంచే టందుకు ఒక ప్రణాళికను అంగీకరించినందులకు అభినందిస్తున్నారు.

చౌకబట్ట - సాధారణ బట్ట

నెలకు 2000 బేళ్లను దక్షిణదేశ మిల్లులనుండి ప్యావల్ రేట్ల ప్రకారము కొనుగోలు చేయుటకున్ను, అందు 400 బేళ్లను రాష్ట్రీయ నూలు కమీషనరుగారిచే నడుపబడుచున్న చేనేతకేంద్రముల వుపయోగానికి ప్రత్యేకించి, తతిమా 1600 బేళ్ల నూలును చౌకవస్త్రముల ఉత్పత్తికిగాను రాష్ట్రచేనేత సహకారసంఘమువారికిచ్చుచుండుటకు యేర్పాట్లు జరిగినట్లు తెలియుచున్నది. మేమింతవరకును పదకు 1600 బేళ్లు చౌకవస్త్రముల ఉత్పత్తికి మాత్రమే ఉపయోగపడుతుందని అనుకొన్నాము. కాని రాష్ట్రసహకార సంఘం ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు జారీచేస్తున్న పర్చుయిలర్లు ప్రకారం వారు మామూలుబట్టను, చౌకబట్టను రెండురకాలవ తయారు చేయించుటకు నిశ్చయించినటులు తెలియుచున్నది. మామూలు బట్ట ఉత్పత్తి కెన్నిబేళ్లు ప్రత్యేకించినది. చౌకబట్ట ఉత్పత్తి కెన్నిబేళ్లు ప్రత్యేకించినది వివరములు తెలియకున్నవి.

హెచ్చుపరేట్లకు విక్రయం

మామూలుబట్ట ఉత్పత్తికిగాను ప్రాథమిక సంఘాలవారికి నూలును చాలా హెచ్చు పరేట్లకు రాష్ట్రసహకార సంఘం, 1. అమ్ముచున్నారు. అనగా నెం. 12/18. పౌనలకట్ట కొన్న రేటు (ప్యావలరు 12.9-0 లైయండగారు 1పౌను. లకు అమ్మబడుచున్నది. రాష్ట్రసహకార సంఘమువారు యీ విధముగా నూళ్ల మీద అధికలాభాలకు తీస్తున్న కార్యవిధానాన్ని మదరాసు ప్రభుత్వమువారు ఎందులకు అంగీకరించి యున్నారో తెలియకున్నది. 1600 బేళ్ళ నూలు చౌక వస్త్రోత్పత్తికి మాత్రమే యుపయోగపడి ప్రజాసామాన్యమునకు ఎక్కువ చౌక వస్త్రము లభ్యము కాగలదని ప్రభుత్వమువారి ప్రకటన ద్వారా తెలియుచున్నది. కాని రాష్ట్రసహకార సంఘమువారు అధికలాభాలను తీస్తూ 1600 బేళ్ళలో కొంత భాగాన్ని అమ్ముకొంటూ యున్నారు. అందువలన ప్రభుత్వమువారుద్దేశించిన చౌకబట్ట ప్రణాళికే అమలు జరగకుండా పోయి, నీద ప్రజలకు చాలినంత చౌకబట్ట చేతికందకుండా పోవుచున్నది. కావున ప్రభుత్వమువారు యీ విషయములో జోక్యము తీసుకొని మిల్లుల నుండి ప్యావల్ రేటుకు కొంటూ యున్న మొత్తము నూలు దేశ చౌక బట్ట ఉత్పత్తికి మాత్రమే ఉపయోగపడేటాను చూడవలెను."

ఆల్జియర్సు గవర్నరు జెనరలు రాజీనామా

జిరో, డిగాల్ పక్షాలకు భేదాభిప్రాయాలు ఏర్పడెనా?

ఆల్జీర్సు, జూన్ 1:—

ఆల్జీర్సు రేడియోలో విలేఖరి జేమ్సువెల్డ్రగారిల్లాచెప్పాడు. ఆల్జీర్సులో జరిగే కార్యవర్గ సమావేశానికి డీగాల్ సేనాని అధ్యక్షుడని ఇప్పటికి అధికారరీత్యా తెలుపబడ్డది. ఆల్జీర్సు గవర్నరైన మార్సల్ పెరూటాన్ రాత్రి చాలా ప్రొద్దుపోయాక వెల్లడిచేసిన రాజీనామాలేఖద్వారా ఈ సంగతి స్పష్టమైంది. ఉత్తరాఫ్రికాలో నాగరుకు ఎవ్వడనే ప్రశ్న ప్రజలను కలతచెందుతోందని ఆయన ప్రకటనలో పేర్కొన్నాడు. జనరల్ నోగ్సు, బాయిసన్‌లు వెంటనే బర్తరఫ్ చెయ్యాలనీ అడ్మిరల్ మికరియల్ జనరల్ మెడిగల్, జనరల్ ప్రయన్ జనరల్ బెర్గరట్‌లన్ గారలను గూడా రాజీనామా నివ్వాలని డీగోల్‌పట్టు. వీళ్లను తొలగిస్తే తప్పకుండా ఒక్కఆదుగైనా సాగదని డీగాల్ పక్షంవారంటున్నారు. ఆమోదించకపోవటం తేలుపుకోవాలని డీగోల్ ఆల్జీర్సుకు వచ్చాడు. ఇప్పటికి ఇతడు పెటాన్‌ను పదగొట్టగలిగాడని స్వతంత్ర ఫ్రాంసుది పైచెయ్యి అయిందనీ అనవచ్చు.

పెరూటన్ రాజీనామా

ఆల్జీర్సు గవర్నరు జనరల్ పెరూటన్ రాజీనామా ఇచ్చాడు. అని రాయిటర్ విలేఖరి లండనుకు రాత్రి కేబిల్ పంపాడు. ఈ సందర్భంలో ఏకీభావమే దాస్యవిమోచనకు మార్గమని ఎంచి, ఏతదనుగుణ్యంగా తాని చేసిరాజీనామాను అధ్యక్షుడుగ డీగోల్ అంగీకరించి, పదాతిదళ అధిపతి ఉద్యోగాన్ని తనను స్వీకరించనివ్వవలసిందిగ పెరూటన్ డీగోల్‌కు వ్రాసుకున్నాడు. ఆయన దీన్ని హర్షించి కాబ్రూసేనాని చెప్పిన చొప్పున నడవమంటూ సమాధానం వ్రాశాడు.

మళ్లీ ప్రతిష్టంభన

జిరో, డీగోల్ సంభాషణలలో ప్రతిష్టంభన ఏర్పడ్డది. కేంద్ర కార్యసంఘానికి సభ్యులను యెవ్వరిని చెయ్యాలనే దాంట్లో తీవ్రభేదాలు కలిగినవి. అయితే కాబ్రూసేనాని చలవవల్ల బుధవారం ఉదయం మళ్ళీ సంభాషణలు సాగించటానికి ఇద్దరూ ఒప్పుకున్నారు. అయినా పరిష్కారానికి ఆశ లేకపోలేదు. బుధవారం మధ్యాహ్నం ఈ సన్ హావర్, డీగోల్‌ను చూస్తాడు. కార్యవర్గ సభ్యుల నియామకానికి సంభాషణలు సాగుతున్నవని గత రాత్రి ఆల్జీర్

EDUCATIONAL

పాఠశాల రిషీవాలీ

6-18 సంవత్సరాల బాల, బాలికలకు నివాసపు పాఠశాల. జూన్ 16 వ తేదీన తెరువబడును. తెలుగు, అరవముల ద్వారా బోధించబడును.

అడ్మిషనులకు యిప్పటినుంచే దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

ప్రిన్సిపాల్, రిషివాలీ పోస్టు.

THE HINDU COLLEGE, GUNTUR.

REOPENS ON THURSDAY, 24th June and offers instruction in the following groups of the Intermediate.

1 Mathematics, Physics, Chemistry.
2 Physics, Chemistry, Botany.
3 Physics, Chemistry, Agriculture.
4. Agriculture, Chemistry, Botany.
5 Mathematics, Accountancy, Banking.
6 Economic Geography, Accountancy, Banking.
7 Indian History, British History, Banking.

B. RAMACHANDRARAO,
Principal.

నోటీసు

మద్రాసు స్మాల్‌కాజు కోర్టు

దావా నెం. 4815/1939 ఇ.పి.నెం. 3220/42

వాది —కె. రఘురామయ్య.

ప్రతివాది:—కె. పల్లిసాహెబ్, బట్ట వర్తకుడు, కదిరి.

అసైనీ డిక్రీహోల్డరు:-కె. నాచారమ్మాళ్.

తనను అసైనీ డిక్రీహోల్డరుగా అంగీకరించుటకున్నూ అమలుకు సదరు డిక్రీ అనంతపూరుజిల్లా మునసబుకోర్టుకు మార్చుటకున్ను నాచారమ్మాళ్ దాఖలుచేసిన పై పిటీషను ది 9-6-43 ఉదయం గం. 11 లకు రిజిస్ట్రారు గారియెదుట వాయిదా వేయబడినది. ప్రతివాది సదరు తేదీకి హాజరుకానిచో, ఆతని పరోక్షమున పిటీషను పరిష్కరింపబడును.

సి. దేవరాజన్,
అసైనీ డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో
S. C. 725/42

వాది—దాపరి కొండన్న.

ప్రతివాదులు:-1. కాజీనులాం అందుమియ్యా వురఫ్ అహమ్మదు మియ్యా సాహెబు. 2. కాజీ బాదుమియ్యా, 3. కాజీ మహమ్మదు అల్లీసాహెబు, 4. కాజీజాఫరల్లీ సాహెబు, 5. కాజీ బాబు అల్లీసాహెబు

ఈ నెంబరులో 3, 4, 5 ప్రతివాదులకు ఈ పబ్లికేషన్ ద్వారా దావా సమాచారము తెలుపడమైనది. యీ దావా 21-6-43 న వాయిదావున్నది. ఆ తేదీన పై ప్రతివాదులు కుదుర్చు గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల సదరు దావాయక్సుపార్టీగా తీర్పానుచేయబడును.

డి. కే. నాగరాజరావు
ఎం. ఏ. బి. ఎల్. వాది ప్లీడరు, నంద్యాల.

చేలం నోటీసు

చీపురుపల్లి తాణా కొత్తకుంకాం,

బాతువ, గడిముడి రాం, గంగం దొర పాలెం గ్రామములలోని సుమారు య 800 లు మెట్టు బంజరులలోని పాసు పహాణీ 6-6-43 తేదిని నజరానాకు చీపురుపల్లి మకాంలో చేలం చేయబడును. విజయనగరం తాణా చింతపల్లి గ్రామంలో సుమారు య 154 లు మెట్టు బంజరు య 150 లు సరుగుడు తోటలు సనికివచ్చె యిసక దిబ్బలున్ను 17-6-43 దిని విజయనగరం కోటలో నజరానాకు చేయబడును. కావలయు భోగటాకు అమిష్లకు గాని, యెస్టేటు కలక్టరుకిగాని వ్రాయవలెను.

సం.) కె. ఎన్. అనంతరామన్,
యెస్టేటుకలెక్టరు, విజయనగరం.

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్క్సువారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసి ప్రజల కోరికను యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా పండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వరకు, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజతగాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే శాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరతుకు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore.

గంటలపంచాంగం

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ
1943 నం॥ జూన్ 3 గురువారం

శు॥ ప్రతి తె 5-10 లో మ 1-45 శేష వర్జ్యం ఉ 7-0 కు.

శు॥ ద్వితీయ జూన్ 4 శుక్రవారం

శు॥ ద్వి పూర్తి మృగ మ 3-34 వర్జ్యం రా 12-46 ల 2-31 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ వైశాఖ బ॥ అమా॥
బుధవారము

జూన్ 5-వ తేదీ

జూన్ నెల 5-వ తేదీ వచ్చుచున్నది. ఆనాడు భారతశాసనసభకీనగరమునుండి, జరుగు ఎన్నిక చాల ముఖ్యమైనది. పదినెలలక్రింద గాంధీ మహాత్ముని, కాంగ్రెసునాయకులను ప్రభుత్వమువారు రాకస్మికముగ కారాగారములలో నిర్బంధించిన పిమ్మట, కాంగ్రెసు పక్షమున అభ్యర్థిని నిలపి పోటీ చేయుట కిదియే ప్రథమము. కాంగ్రెసు నాయకు లందరును బందీకృతులై యుండ, ఇట్టి ఎన్నికలయందు పోటీ చేయదలపెట్టుట వివేకమా యని కొందరు సంశయింప వచ్చును. ఇది చాల సాహసకార్యమని మరికొందరనవచ్చును. కాని ఇది గూడ నొక దైవసంఘటనయే యని తలంపవలసియున్నది. దీనివలన జాతీయనాయకులు తమ యెదుట లేకపోయిననూ గూడ చెన్ననగరవాసులు తమ జాతీయ స్వాతంత్ర్య వాంఛను దృఢముగ వెల్లడించుటకు అపూర్వమగు అవకాశము లభించినది.

భారతప్రజాబాహుళ్య మంతయు జాతీయ స్వాతంత్ర్యము కొరకు కపించిపోవుచున్నదని ప్రపంచమునకు వెల్లడించుటకుగాను కాంగ్రెసు అభ్యర్థికి పోటీలేకుండ వదలివేసిన యెడల, ఎంతయో గౌరవముగనుండెడిది. బ్రిటిషు రాజకీయనాయకుల కది కనువిప్పగ నుండెడిది. కాని, ఇతర అభ్యర్థులు లటు లుపసంహరించుకొనను, జస్టిసుపక్షముమాత్ర మందు కంగీకరింపక, కాంగ్రెసును ప్రతిఘటించుటకే నిశ్చయించుట శోచనీయము. భారతస్వాతంత్ర్యోద్యమమును అడ్డగించుచు, భారతజాతీయ శత్రులకు 'నమ్మిన' బంటుగ నుపచరించుటయే మొదటి నుండియు జస్టిసుపక్షపు పద్ధతి. కడచిన యెన్నికలలో చెన్నరాష్ట్ర ప్రజలీ పక్షమునకు మంచిగుణపాఠమునే నేర్పిరి. కాని, జస్టిసుపక్ష నాయకులింకను దానిని జీర్ణమొనర్చుకొనినటుల లేదు. చెన్ననగరవాసు లీమారు గూడ కాంగ్రెసు అభ్యర్థి కత్యధిక సంఖ్యాక బలముతో విజయము చేకూర్చి, స్వాతంత్ర్య శత్రుల కీదేశపు ప్రజాహితజీవితమున తావులేదని వెల్లడించవలసియున్నది.

ఈ సందర్భమున, చెన్ననగర పోలీసుకమిషనరుగారు, కాంగ్రెసు అభ్యర్థియగు శ్రీ గద్దె రంగయ్య నాయుడుగారికి, ఎన్నికలప్రచారము కొరకు బహిరంగసభల జరుపుకొనుటకుగూడ అనుమతి నొసగకపోవుట విపరీతముగ నున్నది. ఇట్టి అనుమతి జస్టిసుపక్షాభ్యర్థికి మాత్రము సిరాకరింపబడలేదు. అతనిని స్వేచ్ఛగనే సభల జరుపుకొన నిచ్చుచున్నారు. రంగయ్యనాయుడుగారి విషయమున మాత్రము, వారు కాంగ్రెసుసభ్యులైనదీ లేనిదీ, కాంగ్రెసు అభిమానులైనదీ లేనిదీ దెలుపవలెనని కమిషనరు కోరెను. "కాంగ్రెసువారుగాని; అభిమానులుగాని అధికారుల అనుమతి లేని దిసభలను గాని, పూరేగింపులను గాని జరుపుకొనరాద"ని పదినెలలక్రింద గావించిన యుత్తరువును పురస్కరించుకొని ఈ వివరములగోరి యుందురు. శ్రీ నాయుడుగారు "జగమెరిగిన బ్రాహ్మడు". 25 వత్సరములుగ చెన్ననగరమందలి ప్రధాన కాంగ్రెసు నాయకులలో నొకరు. శ్రీ నాయుడుగారు తాను కాంగ్రెసు అభ్యర్థినని బహిరంగముగ ప్రకటించుకొని నిలబడియుండ, కమిషనరుగా రింకను ఇట్టి ప్రశ్నల నడుగుట హాస్యాస్పదము. కమిషనరుగా రుదహరించిన నిషేధాజ్ఞ కాంగ్రెసున కారోపింపబడి శాసనోల్లంఘనోద్యమ ప్రచారమును నిషేధించుట కుద్దేశింపబడినది గాని, ఎన్నికల ప్రచారమును నిరోధించుటకు గాదు. కమిషనరుగా రాయుత్తరువు యొక్క ఉద్దేశమును వదలి దానికి 'అక్షరశః' అర్థము చెప్పినను గూడ— రంగయ్యనాయుడుగారు కాంగ్రెసు వాదియని నిర్ణయించుటకు తమవద్ద సాక్ష్యము లేనపుడు—సభల జరుపుకొనుట కాతని కనుమతి నొసగియుండవలసినది. ఈ విధముగ అనుమతి నొసగనిది, ఒక్క రంగయ్యనాయుడుగారికేగాదు. యుద్ధప్రయత్నములలో ప్రభుత్వమునకు చేదోడుగ నున్న కమ్యూనిస్టుపక్షం గూడ ఇటులనే కాంగ్రెసు అభ్యర్థిని బలపరచుటకు సభలజరుపుట కనుమతిని గోరగా ఖారికిగూడ నిరాకరించిరి. ఇది కాంగ్రెసు అభ్యర్థితరపున ప్రచారమున కాటంకములు గల్పించి, వారి ప్రత్యర్థులకు సౌకర్యము లొసగుటగాదా? చెన్ననగరప్రజల కిది అధికారుల సవాలు. చెన్ననగరప్రజలు 5-వ తేదీన అధికారవర్గమునకును, భారత స్వాతంత్ర్యశత్రులకును తగిన జవాబునగి, తమ ఆత్మగౌరవమును నిలబెట్టుకొనెదరని నమ్మెదము.

మలయా యుద్ధచర్య

వేవెల్ నివేదిక యిపుడు ప్రకటింపబడదు

వెస్టుమినిస్టరు, జూన్ 1:—

మలయా సింగపూరులను గోల్పోయిన యుద్ధచర్యల విషయమై వేవెల్ గారి నివేదికయింకా యిపుడు ప్రకటింపకలేదని డిప్యుటీప్రధాని అట్లీగారివాళ కామన్స సభలో దెలిపిరి. అట్లు చేసినట్టయితే శత్రువుకు ఆ సమాచారములు ఉపకరించవచ్చునని కారణమొసంగబడెను. నార్వే గ్రీసులలో జరిగిన యుద్ధచర్యల విషయములు కూడా అట్లే బయటపెట్ట వీలులేదని రి.

యుద్ధంలో బ్రిటిష్ సామ్రాజ్య జననష్టం

వెస్టుమినిస్టర్, జూన్ 1:—

యుద్ధం మొదటి 3 సం॥లో బ్రిటిషు సామ్రాజ్యానికి మొత్తం మీద కలిగిన జననష్టం సంఖ్య 514993. 92089 మంది చనిపోయిరి. 226719 మంది చప్పిపోయిరి. 88294 మంది గాయపడిరి. 107891 మంది ఖైదీలైరి అని కామన్ససభలో యీవాళ అట్లీగారు లెక్కలు ప్రకటించిరి.

దూరప్రాచ్యంలో సైన్యంలోను నౌకా వైమానికదళములలోను పనిచేసిన 33300 బ్రిటిషు ఆఫీసర్లు సైనికులగతి ఏమైనదో యింకా తెలియలేదు. 24800 మంది బ్రిటిషు ఉద్యోగులు సైనికుల సమాచారములు మాత్రమే తెలియవచ్చెను. ఈ సంఖ్యలలో భారతీయులయు డొమినియను వాసులయు లెక్కలు చేరలేదని యుద్ధ మంత్రి సర్ జేమ్సు గ్రిగ్ గారివాళ కామన్స సభలో దెలిపిరి.

చైనా అధ్యక్షుడు చావలేదు

చుంకింగు, జూన్ 1:—

చైనీయ అధ్యక్షుడు డా॥ లిన్ సన్ గారు చనిపోయారని మెల్బోర్నులో రేడియోలో వచ్చినవార్త నిజంకాదు. ఆతని స్థితి ఆందోళన కరముగా యింకా నన్నట్టికిరి, నిన్న ఆతని స్థితి కొద్దిగా అభివృద్ధిగాంచెను.

సముద్రమార్గ సౌకర్యాలుంటే తప్ప

స్పెయిను యుద్ధంలో దిగజాలదు

స్పెయినుప్రధాని కార్యదర్శి ప్రకటన

లండను, జూను 1:—

సముద్రమార్గాన రవాణాకు కనిష్ట సౌకర్యాలుంటేనే తప్ప స్పెయిన్ యుద్ధంలో దిగజాలదు. అని స్పెయిన్ ప్రధానియొక్క సహాయ కార్యదర్శి కెప్టెన్ కిరోగారు స్పానిషు జగ్రాఫికల్ సొసైటీలో ఇవాళ మాడ్రిడ్‌లో మాట్లాడుతూ చెప్పారు.

అటంకాలు

"ఐరోపా ఖండంతో కలిపే రైలు మార్గాలు స్పెయిన్ కిప్పుడు మూడే ఉన్నాయి. పిరనీపర్వతశ్రేణి కావల నవకావలసినవన్నీ లభించినా ఈ సౌకర్యాలు సరిపోవు. సముద్రరవాణా సౌకర్యాలు సక్రమంగా సరిపడినన్ని ఉంటేనే తప్ప విమాన పైకి, కోస్తారక్షకదళం ప్రయోజనమేమీ ఉండదు. వర్తకనౌకలు, యుద్ధనౌకలు లేని ఇతరబలము, బలగమూ వృథా అవి లేకపోతే తనస్వాతంత్ర్యానికి స్పెయిను తిలోదకాలిచ్చుకోవలసి యుంటుంది.

సముద్రాధిపత్యం

సముద్రాధిపత్యం లేకపోతే ఎంతబలమైన దేశానికి చెందిన సేనైనా, విమానదళమైనా విపరీతకష్టనష్టాల కెరకావలసి వస్తుంది. ఎన్ని నౌకలు ముణుగుతూన్నా బ్రిటనుకు సముద్రంపై మంచి ఆధిపత్యముంది. అయితే జలాంతర్గామి సంగ్రామంద్వారా అక్షరాజ్యాలు దాన్ని తెల్లక్రిందులు చెయ్యగలవో, లేవో చూడవలసియుంది' అని చెప్పారు.

అమెరికా పడమటి కోస్తాపై దాడులు

ఇంతవరకు 3 సార్లు జరిగినవి

వాషింగుటను, జూను 1:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల పడమటి కోస్తాకు జపాను జలాంతర్గాముల వల్ల, విమానములవల్ల మూడుసార్లు దాడి తటస్థించినట్లు అమెరికా సంయుక్తరాష్ట్ర పార్లమెంటను కాంగ్రెసుయొక్క సెనేటు సభకు అటవీ శాఖాధికారు లెరిగించినట్లు వేడు తెలిసినది. ఈ దాడులు ఎప్పుడు జరిగినవో బయటపడలేదు. మూడుదాడులును అడవుల పైననే జరిగెను. వీటిలో రెండిటికి శత్రువిమానములును మూడవదాడికి జలాంతర్గామియు కారణము. మూడవదాడిలో ఒక జలాంతర్గామి కొలంబియా నదియొక్క ముఖద్వారము వద్దకువచ్చి అడవిపై నుండు ప్రేల్చెను. తక్కిన రెండు సందర్భములలోనైనను, జపానువిమానములు, సమీపమునున్న జలాంతర్గామినుండియే బయలుదేరి వచ్చి యుండవలెనని అటవీశాఖ ప్రధానోద్యోగి అభిప్రాయ పడుచున్నాడు.

అట్టూ ఆక్రమణ

శత్రుసైనిక బల విధ్వంసము

వాషింగుటను, జూన్ 1:—

"అట్టూ దక్షిణ వైగృతి పశ్చిమభాగములలో పనిచేయుచుండిన అమెరికను సేనలు చికగాఫ్ రేవువద్ద సంధించినవి. అక్కడక్కడ మిగిలియున్న జపాను సైనికులు వీరావేశముతో ఎదిరించగా వారిని తుదముట్టించినవి. 29 వ తేదిరాత్రి 400 మంది శత్రుసైనికులు మరణించిరి" అని అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళశాఖవారు నేడొక ప్రకటన చేసిరి.

కిస్కాపై విమానదాడి

అట్టూనుండి అమెరికను విమానములు ప్రక్కననున్న కిస్కాదీవిపై దాడిగావించెను.

అమెరికా బొగ్గుగనులలో సమ్మె

5 లక్షలు పాల్గొనుచున్నారు

లండను, జూన్ 1:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల బొగ్గుగనులలో 5 లక్షల మంది సమ్మె మొదలుపెట్టారు. రోజుకు 2 డాలర్లు జీతం హెచ్చించాలని వీరికోరెక్కె. గనుల యజమానులు 80 సెంట్లకంటె హెచ్చించ వేదలేదన్నారు. రాజీసంభాషణలు సాగుచున్నవి. ప్రభుత్వదేశాంగ కార్యదర్శి మాట్లాడుతూ ఇదేప్రభుత్వంపైన సమ్మె సాగించినట్లే అవుతుందనీ, అందువల్ల సమ్మె విరమించటం ఉత్తమమని నిన్నరాత్రి హితవు నిచ్చారు. గూడ్సెట్టుకు కార్మికపక్షమునకి ప్రత్యేక సదనలని కొంద రంటున్నారు. సమ్మెనాయకుడు లెవిస్ గారు రోజుకు 1½ డాలర్లు హెచ్చిస్తే చాలునని అన్నారు. యజమానులు కొందరు పట్టుదలగా ఉన్నారని ప్రభుత్వ కార్యదర్శి ఇన్సగా రన్నారు.

ఫాగియాకు దెబ్బ

మిత్రవిమానదాడులవల్ల ఇటలీకి క్లిష్టస్థితి

లండను, జూన్ 1:—

ఇటలీలో ఫాగియాపట్టణమునకు నిన్న చేటుమూడినట్లు ఇటలీయను ప్రకటన ఒప్పుకొనుచున్నది. సార్డీనియాలో కాగ్లియారీలో కలిగిన నష్టమును ఇంకను లెక్కించలేదు.

ఫాగియాపైన అమెరికను విమానములు గావించిన దాడియొక్క ఫలితములను బ్రిటిషుప్రకటన వివరించుచున్నది. విమానాశ్రయములకు బాగా దెబ్బతగిలెను. విమానాశ్రయములో నున్న శత్రువిమానము లనేకము నాశనమయ్యెను. విమానములుంచు తావు శిథిలమైనది. రైల్వేప్రదేశమున కును ఇట్టి గతియేపట్టెను. అమెరికను ఆకాశదుర్గ విమానములు ఫైటరు విమానములతోడ్పాటులేకుండనే ఇక్కడకు వచ్చి బాంబులు వేసెను. శత్రువిమానముల వల్ల ఏర్పడు ప్రతిఘటనము నీవిధముగా అమెరికను విమానములు తృణీకరింపగలుగుచున్నవి.

సార్డీనియా

సార్డీనియాలో విద్యుత్కేంద్రములు సైనికావాసములు, రేవులు ముఖ్యముగా దెబ్బతిన్నవి. పాంటిరోమా రేవులో ఒక మోటారు నావకు బాంబుతగిలినపుడు అది ప్రేలి దానితునుకలు పైకిలేచెను. 2, 3 గంటలదీవిపైన బాంబులు వర్షమువలె కురిసెను.

మిత్రవిమానములు పాంటిలేరియాను నిర్లక్ష్యమొనరించలేదు.

సిసిలీలో అగస్టాపై నిన్న మిత్రవిమానములు దాడివెడలినవి.

ఇటలీకి సందిగ్ధావస్థ

ఇటలీకి సమీపమునున్న ఇటాలియను దీవులను సిసిలీ సార్డినియా పాంటిలేరియాలకు క్రొత్తగా కొన్ని శత్రువిమానములు, దాడిసలుపు మిత్రవిమానముల చెదుర్కొనుటకుగాను పంపబడినవి. ఈ మూడుదీవులకు వరుసగా విమానములను శత్రువు పంపుచుండినచో అవి నాశనమై ఇటలీదేశరక్షణకు విమానములు లేకుండపోవును. ప్రతిఘటించుటకు విమానములను పంపనిచో, సిసిలీ సార్డినియా పాంటిలేరియాలను సర్వనాశన మొనరించి మిత్రవిమానములు ఇటలీదేశముపైన ఇప్పటి నుండి ఎక్కువగా సంరంభింపగలవు. ఎట్లయినను శత్రువుకే నష్టము.

మొత్తం శత్రువిమాననష్టం

శత్రువిమానము లీ దీవుల కెక్కువగా వచ్చినకొలది ఎక్కువగా నాశనమగుచున్నవి. మే నెలలో 337 శత్రువిమానములు ఆకాశమున పోరాటములో కూలెను. ఇవికాక విమానాశ్రయములలో నుండగానే పాడైనవి చాలా ఉండును. ఇక్కడ మిత్రనష్టము 108 విమానములు మాత్రమే.

రష్యా:

3 శత్రుడివిజనుల నాశనము

మాస్కో, జూను 1:

ఉత్తరమున లెనిన్గ్రాడునుండి దక్షిణమున టాగన్‌రాగు వరకును మూడు నాలుగు శత్రుడివిజనులు నాశనమైనవి. మార్చినెల నుండి యుద్ధమంత ముమ్మరముగా లేనప్పటికిని ఇట్టిఫలితము కలిగినది. యూక్రేయిలో లిసిచాన్స్కు వద్ద 7 వేల మంది జర్మనులు మరణించిరి.

స్మాలెన్స్కు వద్ద మార్చినెలాఖరునుండి 5 వేల శత్రుసేన సంహరింపబడెను.

నిన్న యూక్రేయిలో లిసిచాన్స్కు దగ్గరను కొకసనులో నవరాసిస్కుకు ఈశాన్యమునను కొలదిపాటి పోరాటము కొనసాగెను.

బొలోగోస్కు బ్రియాన్స్కు రెండిటాలు సోవియటు విమానముల ఆగ్రహమునకు గురియయ్యెను.

గ్రీసువై బాంబులు

లండను, జూన్ 1:—

నిన్న గ్రీసు పశ్చిమకోస్తావద్ద పెఫోలోనియా దీవివద్ద ఒక చిన్న శత్రునావ ధ్వంసమయ్యెను.

లండను, జూను 1:—

ప్రస్తుత విమానస్థితిలో యుద్ధ సన్నాహాల యత్నాలకు సంబంధించిన అత్యధికమైనపను లన్నిటిని మానివేయవలెననిజపాన ప్రధాని జవరలు టోజోగారీవాళ చెప్పినట్లు టోకియో రేడియో దెలిపెను.

భారత అసెంబ్లీ

ఢిల్లీ, జూన్ 1:—

భారత అసెంబ్లీ వర్షర్తు సెషను జూలై 26 వ తేదీన ప్రారంభమవుతుంది.

ప్రభుత్వంవారి బిల్లులు ఇతర కార్యక్రమముపై జూలై 26, 29, 30 ఆగస్టు 2, 3, 4, 5 తేదీలలో చర్చ జరుగుతుంది.

ప్రజాప్రతినిధుల బిల్లులను గురించి జూలై 29 వ తేదీ చర్చ జరుగుతుంది. ప్రజాప్రతినిధుల తీర్మానాలపై జూలై 27 ఆగస్టు 6 తేదీలలో చర్చ జరుగుతుంది.

తాల్పడేకేసు

ప్రీవీకౌన్సిలు అప్పీలుకు ఫెడరలుకోర్టులో దరఖాస్తు

ఢిల్లీ, జూను 1:—

తాల్పడేకేసు సందర్భమున 26 వ నిబంధన చెల్లదని ఫెడరలు కోర్టువారు వుత్తరువుచేసిన తరువాత దానికి అర్హతను కలిగించడానికి గవర్నరు జనరలు చేసిన ఆర్డినెన్సును గురించి ఫెడరలుకోర్టువారు ఆలోచించవలెనని నిన్న ఇండియా అడ్వకేటు జనరలు సర్ బి. ఎల్. మిత్తరు గారు ఫెడరలుకోర్టువారికి విన్నవించారు. ఫెడరలుకోర్టువారు ఏప్రిలులో తాము చేసిన వుత్తరువునే స్థిరపరస్తూ నిన్న మళ్లీ తీర్పు చెప్పారు.

దీనిమీద ప్రీవీ కౌన్సిలుకు అపీలు చేసేందుకు అనుమతి నియ్యరాదని యీవాళ మిత్తరుగారు ఫెడరలు కోర్టులో పిటిషను పెట్టారు. ఏప్రిలు 26 వ తేదీని గవర్నరు జనరలుచేసిన ఆర్డినెన్సు వల్ల 26 వ నిబంధనకు మళ్లీ అర్హతకలిగింది. గనక తాల్పడేగారిని చెరసాలలో పెట్టి సెక్యూరిటీ ఖైదీగావుంచడం అక్రమంకాదని ఫెడరలు కోర్టువారు వుత్తరువు చేసివుండ వలసింది అనికూడా మిత్తరుకోరు యీ పిటిషనులో వ్రాశారు.

ఫెడరలుకోర్టులో బెంగాలు ప్రభుత్వం అపీలు

ఢిల్లీ, జూను 1:—

స్పెషలుకోర్టుల ఆర్డినెన్సు చెల్లదని కలకత్తా హైకోర్టువారి దివరకు వకకేసులో తీర్పుచెప్పారు. ఈ తీర్పును రద్దుచేయాలని కోరుతూ బెంగాలు దొరతనంవారు ఫెడరలుకోర్టులో అపీలుచేశారు. ఈ అపీలులో యీవాళ రెండుపార్టీల న్యాయవాదులున్ను వాదించారు. తీర్పువాయిదా వేయబడినది.

ముస్లిమ్‌లీగు సభ్యుని రాజీనామా

జిన్నావైఖరికి అసమ్మతి

మదరాసు, జూను 2:—

జిన్నాగారును, ముస్లిలీగువారును కాంగ్రెసు యెడల అవలంబించుచున్న వైఖరికి అసమ్మతి దెలుపుటకుగాను మద్రాసురాష్ట్రీయ ముస్లిమ్‌లీగు కార్యదర్శియను అల్లాబిరాచాగారు లీగులో నన్నిపదవులకును రాజీనామా నిచ్చిరి. జిన్నాగారికి పంపిన రాజీనామా లేఖలో ఆయన యిట్లువ్రాసెను:—

కాంగ్రెసుయెడల మీ రవలంబించుచున్న వైఖరి నాకు యిష్టములేదు. ఐనను మహా నాయకులను మీయెడల నాకు ప్రేమ, గౌరవము కలదు. కాంగ్రెసుయెడల మీ వైఖరి మరియొక విధముగానున్నచో బాగుండెడిది. మీరును గాంధిగారును సంపూర్ణముగా పరస్పర సహకారము గావించుకొననిచో పాకిస్థాను గాని, హిందూస్థాను గాని యుండజాలదు. ఇందు విషయమై మీ రవలంబించు పద్ధతి యెంత మాత్రము సహకారికాదు.

కాంగ్రెసు బలహీనమైన-

కాంగ్రెసువారు పూర్తిగా లొంగిపోవలెనని మీరు కోరితిరి. నా కిది యిష్టముకాదు. ఎందుకనగా, కాంగ్రెసు బలహీనమైపోయి, నైతికపతనము నొందుచో మహమ్మదీయులకుగాని, ఇతరులకుగాని నిజమైనసేవ చేయజాలదు. ఢిల్లీ ఉపన్యాసం-తదనంతరం ఢిల్లీలో మీరు గావించిన ఉపన్యాసము నాకు ఆశ కలిగించెను. సకాలమున మీరు జోక్యము కలిగించుకొనుటవల్ల భారతదేశ మునకును ప్రభుత్వమునకును కష్టము తొలగునని దలచితిని. గాంధిగారిలేఖకు పంప ప్రభుత్వమువారు నిరాకరించిరని పత్రికలలో చదివినప్పుడు మునిశితమైన స్థితియేర్పడెనని సంపూర్ణముగా గ్రహించితిని కాని గాంధిగారి లేఖపై వ్యాఖ్యానము గావించుచు మీరు చెప్పినమాటలు నాకు వచ్చుటలేదు. గాంధిగారిని మీరు కలిసికొనుటవల్ల నష్టమేమియు కలిగియుండెడిదిగాదు. పైగా భారతరాజకీయ స్థితిగతులన్నియు అమాంతంగా మారిపోయియుండెడివి. కాని భారతదేశము దురదృష్టవంతమగు దేశము. భారతదేశ కష్టములను భగవంతుడే తీర్చవలసియున్నది.

కాంగ్రెసు నాయకులు చాలామంది జెయిళ్లలో ఉన్నారు. వారికో ముస్లిలీగు నాయకులు మాట్లాడుటకు వీలులేదని గవర్నమెంటువారు శతిస్తున్నారుకనుక జెయిళ్లలో కాకుండా బయటఉన్న కాంగ్రెసు ప్రముఖులతో సంప్రతించి ముస్లిలీగువారికి స్వయం నిర్ణయాధికారం ఉండవలెననిఅంగీకరిస్తు జిన్నాగారికి వ్రాయవలెను. హిందువులు మహమ్మదీయులుకూడా గవర్నమెంటుకు తోడ్పడి సహకారము చేయవచ్చును, కాని మహమ్మదీయులు గాని హిందువులగాని ఒకరి నింకొకరు సాధించదానికోసం గవర్నమెంటుతో సహకారం సాగించడం నేను సహించిస్తాను. ఇటువంటి ధోరణిని జిన్నాగారు అవలంబించుటవల్ల నేను వీరులోనుండి వీడిపోవున్నాను. పాకిస్తాను ఏర్పడవలెనంటే కూడా హిందూ మహమ్మదీయ సఖ్యత అవసరం. హిందూ మహమ్మదీయ సఖ్యతకు భంగకరంగా ముస్లిలీగు వ్యవహరిస్తోంది. గనుక నేను దానిలోనుంచి విడిపోతున్నాను.

స్టాండర్డు క్లాతు సలహా సంఘం

మదరాసు ప్రభుత్వం నియమించిరి

జులయిలో వస్త్రవిక్రయం

మదరాసు, జూను 2:—

ఇండియా ప్రభుత్వంవారి స్టాండర్డుక్లాతు స్కీము ప్రకారం యీ రాష్ట్రంలో సలహా సంఘమును మదరాసు ప్రభుత్వంవారు నేడు నియమించిరి. ఈ సంఘమువారు స్టాండర్డు క్లాతు పంపకం, విక్రయం యేర్పాటులను గూర్చియు, అది ఎవరికి ఉద్దేశింపబడినదో ఆ పేదప్రజలకు సిగ్గీతరలకు అందజేయుటకు ఏర్పాటులను గూర్చియు ప్రభుత్వంవారికి సలహాచేయుదురు. జిల్లాలలో పంపకానికి వేరే జిల్లాసంఘాలుండవు. అచట సరఫరాగూర్చి కలక్టరులే ఏర్పాటు చేయుదురు.

ఇండియా ప్రభుత్వంవారు తయారు చేయించుచున్న మిల్లు స్టాండర్డుగుడ్డ జులయి రెండోవారంలో యీ రాష్ట్రానికి వచ్చి ప్రజల కందగలదు. చేనేత సహకార సంఘములద్వారా రాష్ట్రప్రభుత్వంవారు తయారు చేయించిన చౌకగుడ్డ కొంత అపుడే తయారయింది. అది జూను 15 నుండి విక్రయానికి రాగలదు.

సభ్యుల పేరులు

రాష్ట్రసలహాసంఘ సభ్యులుగ యీ దిగువ వారు నియమింపబడిరి.

అధ్యక్షులు-అడ్వైజరు హుడుగారు.

కార్యదర్శి - యారను కమిషనరు వెంకటరామనుగారు.

సభ్యులు - అడిషనలు డెవలపుమెంటు కార్యదర్శి - టి. శివశంకరంగారు, సహకార సంఘముల రిజిస్ట్రారు; బి. డబ్ల్యు. కాచిలరు, సి. ఎస్. రత్నసభాపతి మదల్యారుగారు (మిల్లుల తరపున) శ్రీ పురుషోత్తమదాసు, సి. హెచ్. శివిచాదుల్లాగార్లు (వర్తకుల తరపున), టి. ఎ. రామలింగం చెట్టి, బి. రామచంద్రా రెడ్డిగార్లు (వస్త్రం వాడేవారి తరపున) ఎస్. ఆర్. వరదరాజులు నాయుడుగారు (కార్మికుల తరపున.)

స్టాండర్డుగుడ్డ విక్రయించుట కంగీకరించు వర్తకుల పేర్లు తెలుపవలసిందిగా జిల్లా కలెక్టరులు ప్రభుత్వమువారిచే కోరబడిరి.

మదరాసు రాష్ట్రములో స్టాండర్డుక్లాతు యితర రాష్ట్రాలలో వలెగాక యీరాష్ట్రము వారికి తగినట్లు పాడుసుచీరలు, పొట్టి గుండారులు నేయించబడునని పర్టింగుడ్డ మాత్రము అన్ని రాష్ట్రాలకు ఒక్కటిగనే యుండునని యీ తెలియుచున్నది. ఇతర రాష్ట్రాలలో చీరలు 49" వెడల్పుంటే యీ రాష్ట్రమువారికి 44" వెడల్పుండును ఈ రాష్ట్రానికి నిర్ణయింపబడిన కోటా కూడ తగ్గించి, చేనేత మగ్గాలపై ఎక్కువ నేయించుకొనుటకు ఇండియా ప్రభుత్వము వారంగీకరించిరని తెలియుచున్నది.

మదరాసు నూలు వర్తకులసంఘం

మదరాసు, జూన్ 2:—

మదరాసు నూలు వర్తకసంఘం వార్షికోత్సవం మొన్న చీనాబజారులో జరిగినపుడు, అధ్యక్షులు జమ్నదాసు జె. త్రోపనుగారి ఉపన్యాసమును ఉపాధ్యక్షులు చదివిరి.

ప్రభుత్వంవారు నూలు ధరలను న్యాయముగ లాభాలు చేర్చి నిర్ణయించి, నూలు వ్యాపారస్తుల ద్వారా అందరు నేతగాండ్రకు అందునట్లు చేయాలని అధ్యక్షులు సూచించిరి. కోఆపరేటివు సంఘాలకు చెందిన నేతగాండ్రేకాక యింక నచేకులు చేనేతపనివా రున్నారనియు వారందరికి, నూలు వ్యాపారస్తులే నూలు సప్లయి చేయవలసియుండుననియు చెప్పిరి. నేతగాండ్ర విషయం శ్రద్ధవహించి, నూలు వడికేవారిని అశ్రద్ధచేయరాదనియు, ప్రత్తిధరకు నూలు ధరకు చాల వ్యత్యాసముండుననియు, కనుక నూలు ధర తగ్గించి, చేత్తో నూలువడకు వారినిగూడ ప్రోత్సాహం చేయాలనిరి.

యస్. కె. సుందరమయ్యరుగార్తు నూతన వత్సరము అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

క్వినేను సప్లయి

ఈ రాష్ట్రంలో ప్రజల ఉపయోగార్థం ఇండియా ప్రభుత్వంవారు మరో 4000 పౌనుల క్వినైను యిచ్చిరి. ఇందు 1000 పౌనులు నిలువయుండుంచి, 400 పౌ॥ కాఫీ మున్నుసతోటల కూలివారికిచ్

రసవిలాసిని

శిర్యకుసుంబ్రిపవకళ, ధారణాశక్తిని వృద్ధిచేసి ఎల్లరకును సంతోషములో తృప్తి నొందించు పరమఔషధం. వెల రూ. 1/-

మదనమంజరీ గ్రంథవ, 184 ప్రైమరీవారు, మద్రాసు.

ఆధ్యక్షులు:—శ్రీ. వెంకటేశ్వర్లు.

అనంతపురము:—శ్రీ. పాలయ్య, జాన్సీలీ.

అనకాపల్లి:—శ్రీ. యం. భ్రార్యు,

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటే

డిస్ట్రిబ్యూటర్లు:- ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

రూ 60,000 ల ఆభరణాలు

యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత వెనిపోసులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక కాంపిలు పెట్టును యీతగ్గింపు తీసివేయక మునుపే ప్రానుకొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మలుగల క్వాటలాను, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

Clerks WANTED

IF you are a matriculate or the equivalent, or if you already have clerical experience, there is a job for you in one of the Defence Services. You must be ready to serve anywhere in India or Overseas, and you earn at least Rs. 60 plus free quarters, food and clothing, and you have every opportunity of gaining quick promotion.

Application Form can be had from any of these Technical Recruiting Offices.

BANGALORE : Cornwallis Barracks, Trinity Road.
BEZWADA : "Sorab Manor", Bunder Road,
COIMBATORE : Trichy Road.
MADRAS : Pudupet Lines, Mount Road P. O.
TRICHINOPOLY : Madura Road,
TRIVANDRUM : Bharat Building, Railway Station Road.

"లివర్టైన్"

పిల్లల కడుపులో బల్లవ్రాడి

నాట్యకళాప్రపూర్ణుని ఆశయం

"కళోద్ధరణకై జీవితశేషమును గడపసంకల్పము"

షష్టిపూర్తి సందర్భమున కానుక ఇచ్చుట ఉచితము

బళ్లారి, మే 30:—

శ్రీ టి. వి. కృష్ణాంధ్రపు, బి. ఏ. పత్రికా రచయిత, ఇట్లువ్రాయుచున్నారు:—

"ఇకముందు రంగస్థలము నెక్కను" అని నాట్యకళా ప్రపూర్ణ రాఘవాచారిగారనినట్లు ఆంధ్ర, కృష్ణాపత్రికలయందు ప్రకటితమైన దానిపై, వారిని సందర్శించి వారియభిప్రాయములను తేటతెల్లముగ తెలిసికొనగోరితిని. వారి నిజాభిప్రాయమునకూ, ప్రకటితమైన ధోరణికి అవంతయు సంబంధమున్నట్లు గోచరింపనందున సదరు అభిప్రాయములను మీ పాఠక లోకమున కందజేయుచున్నాను.

నేటి రంగస్థలముల స్థితి

మున్ముందు చెప్పకలసిన దేమన, "ఇకముందు నాటకములలో పాల్గొనను" అనుటకు మారుగా, వారి అంతర్గతాభిప్రాయ మేమనగా, నేటి రంగస్థలము, నటప్రమేళనము, ప్రదర్శనా విధానము కలగూరగంపగానుండి, కళకు ప్రాధాన్యము లేక తనితరములకు ప్రాధాన్యమిచ్చుచుండుటచేత, ఇట్టి శోచనీయ పరిస్థితులలో తామిక ముందు ప్రవేశింపకూడదని వారి నిశ్చయము కాని కళోద్ధరణ పని కిట్టి వ్యతిరేక ధోరణితో ఆశయ పరిపూర్తికాదు. 2 కోట్లు సంఖ్యగల ఆంధ్రుల కళాప్రతిభకు తగిన నాటకశాల, నాట్యకళాబోధనానుకూలములు, యువకుల నుత్తేజింపజేయు నూతన నాటకములు, తయారుచేయుటకు తన జీవిత శేషమును వినియోగింపవలెనని కాంక్ష వారికి తీవ్రముగానున్నది. ఖండాంతరముల ఖ్యాతికెక్కిన వీరి కళాపటిమను ఆంధ్రమాతకు కళాధనచేసి కృతార్థులు కావలెనని వీరి జీవితాశయము. ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వారు వీరిని నాట్యకళాబోధన ప్రణాళికను తయారుచేయమని నియోగించి, వీరు ఒక ప్రణాళిక నట్లే తయారుచేసి యిచ్చి, ఇప్పటికి 2, 3 ఏండ్లు దాటవచ్చినది. ఆకృషి కమ్మయినందులకు వీరు విచారం తెలిపిరి.

షష్టిపూర్తి సన్మానము

సంస్కారాభిలాష పుట్టుపురకుండవచ్చును కాని పాత్రతను పరిగణించి అట్టి సంస్కారప్రియుల కుత్తేజ మొసంగవలెను. నాట్యకళా సంస్కారమునకు తత్కళా ప్రపూర్ణులకంటె యోగ్యత కలిగిన దిట్ట ఆంధ్రులకు లభ్యమగుట కల్ల. వీరిపై గౌరవము కలిగిన ప్రముఖులు ఆంధ్రులలోనే కాక, సామాన్యులలోనేకాక, ఇతర ప్రాంతములందు, మహారాజులు జమీందారులందు లెక్కకు మిక్కుటముగా కలరు. కార్యకర్తలను కళారాధకులు నడుముకట్టి యీ అనుకూలపరిస్థితులను సమన్వయించి, నాట్యకళాప్రపూర్ణుని షష్టిపూర్తి అవకాశమున పురస్కరించుకొని, వారి జీవితాశయము నెరవేరునట్లు షష్టిపూర్తి విశేషములను నేకరించి, వారికొక బహిరంగ సన్మానమొనర్చి ఆ యూలధనమును కళాసంస్కారమునకై వారికితోచినట్లు వెచ్చింపవలెనని ఏల కోరరాదు? ఇది ఆంధ్ర నాటక కళోద్ధరణకు ప్రథమ సోపానమనుట; నిర్మాణరూపమగు కార్యక్రమముగ పరిణమించును; అంతేకాని, "రంగస్థలమునుండి సన్యసింపనై" అని పెడార్థములతీసి, ప్రకటించి, మకర బాష్పములరాల్చెడి విధ్వంసక ధోరణి మాత్రమెన్నటికీ కాదు. "అయ్యో! విరమించెనే" అని వాపోయిన కళాపోషకులు ఏదీచూతము ఎంతవరకీ కళాభివృద్ధికి తమ సానుభూతిని కార్యరూపమున చూపెదరో. ఆంధ్రుల పట్టుదల, కార్యతత్పరత, స్వసంఘములోనున్న ప్రఖ్యాత ప్రతిభావంతులకు మసిపూయకమున్నవలనొనర్చి, తత్ప్రతిభను విశ్వకళ్యాణమునకై వినియోగించుకొనెడి ఘనత, అట్టి నాట్యకళానిధి నేర్పరుచుటలో లోకమునకు వ్యక్తమగును.

ఆంధ్రుల బాధ్యత

"మీకు షష్టిపూర్తి అవకాశమున కళాసంస్కారమునకై కొంత నిధిని మీకుచితమని తోచినట్లు వినియోగించుటకై ఆంధ్రలోక మర్పించిన మీరు తదితర వ్యాపకములన్నిటిని (న్యాయవాదివృత్తి మున్నగునవి) వదలి, ఆర్థిక సమస్యకై మీకాలము నింకవృథాపుచ్చక నాట్యకళా సంస్కారమునకై మీ జీవితమును గడపెదరా" అని అడిగిన ప్రశ్నకా కళాప్రియుడు, "అట్లే అయినచో ఇప్పుడున్న నా జీవితపాశముల నన్నిటిని త్రెంచి, న్యాయవాద వృత్తికి రాజీనామా నొసంగి కళాసేవకై ఏకాగ్రచిత్తతతో పాటుపడెదనని" చంకలు గ్రుద్దుకొనెన! బండరుకే బళ్లారినుంచి బదిలీఅయ్యెదననెను!

కళారాధకులగు ప్రత్యేక వ్యక్తులపైనేకాక, నాటకసంఘములపైనను, ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారిపైనను, ఆంధ్ర రాష్ట్రసిద్ధికై ప్రాకులాడెడి ఆంధ్రమహాసభవారికైనను యీ సందర్భమున గొప్పబాధ్యతకలదని గుర్తెరుంగవలెను. ఈ సూచనను బలపరచువారు పత్రికా మూలకముగా గాని, లేక నాపేరట వ్రాసి కాని, తమ అమూల్య సలహాల నొసంగ కోరుచున్నాను.

కీ॥ శే॥ గణపతిరావు గుంటక్ గారు

బొంబాయి ఆంధ్ర ప్రముఖుని నిర్యాణము

బొంబాయి, మే 28:—

బొంబాయినుంచి శ్రీ నల్లాల చక్రవర్తి నరసింహాచార్య గారు, అడ్వకేటు, ఇట్లు వ్రాయుచున్నారు:—

బొంబాయి ఆంధ్రప్రముఖులును, పద్మసాలికుల నాయకులును, బొంబాయి తెలుగు సమాచార్ పత్రికా నిర్వాహకులును, తెలుగు సంస్థలకు ప్రముఖ సేవ నొనరించిన, శ్రీ గణపతిరావు వెంకటనర్సయ్య గుంటకుగారు ఈ నెల 21 వ తేదీని కామాటిపురమున స్వగృహమున నిర్యాణము నొందిరని ఆంధ్రప్రపంచమునకు తెల్ప విచారించుచున్నాను. నిరసంపత్తుగలిగియు, నిరాడంబర నిష్కల్మష నిరంతర సేవకుడే పరమావధిగా నుంచుకొని దాదాపు 40 సంవత్సరములు పాటుబడిన తెలుగు సోదరుని అస్తమయము మనకందరికి తీరనిష్టము గల్గించినదనుటలో నతిశయోక్తి లేదు. ఏపనికీ వెనుకతీయక గుణ మతనియందు కన్పింపకుండెను. నాగపుర కాంగ్రెసు వరకు ఆంధ్ర దేశమునకు ప్రయత్నసహితో ఆంధ్రమహాసభలకు శ్రీ శంకరరావు పక్షవారితో పల్లియుండెను. అపూర్వమగు ఆంధ్ర గ్రంథముల తన స్వంత గృహపుస్తక భాండాగారమున జేర్చుకొని యుండెను. ఆంధ్రభాష యొక్కపగ చదువ నేర్వకపోయినను, చదివించుకుని యానందించి మహారాష్ట్రదేశమున ప్రచారము చేయుటకాసక్తిపడుచుండెను.

చనిపోక ముందు పందరపుపేటయందున్న నొక ధర్మశాల నిర్మించి యందు పుస్తక భాండాగారమును నెలకొల్ప తన కుమారుల నొప్పించెను.

ఆంధ్రమాత కడుపున ఇట్టి నిరాడంబర సేవక మహనీయు లెందరో ఉండవచ్చును, గాని, శ్రీ గణపతిరావు వంటి కుమారరత్నమును గోల్పోవుటలో నాపేరు తీరని నష్టము గల్గెనని చెప్పక తప్పదు. ఆంధ్రసోదరులు ఈ ఆదర్శపురుషుని లెక్కకు మిక్కుటముగా కలరు. కార్యకర్తలను కళారాధకులు నడుముకట్టి యీ అనుకూలపరిస్థితులను సమన్వయించి, నాట్యకళాప్రపూర్ణుని షష్టిపూర్తి అవకాశమున పురస్కరించుకొని, వారి జీవితాశయము నెరవేరునట్లు షష్టిపూర్తి విశేషములను నేకరించి, వారికొక బహిరంగ సన్మానమొనర్చి ఆ యూలధనమును కళాసంస్కారమునకై వారికితోచినట్లు వెచ్చింపవలెనని ఏల కోరరాదు? ఇది ఆంధ్ర నాటక కళోద్ధరణకు ప్రథమ సోపానమనుట; నిర్మాణరూపమగు కార్యక్రమముగ పరిణమించును; అంతేకాని, "రంగస్థలమునుండి సన్యసింపనై" అని పెడార్థములతీసి, ప్రకటించి, మకర బాష్పములరాల్చెడి విధ్వంసక ధోరణి మాత్రమెన్నటికీ కాదు. "అయ్యో! విరమించెనే" అని వాపోయిన కళాపోషకులు ఏదీచూతము ఎంతవరకీ కళాభివృద్ధికి తమ సానుభూతిని కార్యరూపమున చూపెదరో. ఆంధ్రుల పట్టుదల, కార్యతత్పరత, స్వసంఘములోనున్న ప్రఖ్యాత ప్రతిభావంతులకు మసిపూయకమున్నవలనొనర్చి, తత్ప్రతిభను విశ్వకళ్యాణమునకై వినియోగించుకొనెడి ఘనత, అట్టి నాట్యకళానిధి నేర్పరుచుటలో లోకమునకు వ్యక్తమగును.

ఆంధ్రదేశ పత్రికా సంపాదక మహాసభ

జూలైలో గుంటూరులో జరుప ఏర్పాటులు

బెజవాడ, మే 30:—

ఆర్గనైజరు శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణం గారిట్లు వ్రాయుచున్నారు:—

రెండేళ్లక్రితము బెజవాడ నగరములో జరిగిన ప్రథమాంధ్రదేశ పత్రికా సంపాదక మహాసభయందు ద్వితీయ మహాసభను చిత్తూరుజిల్లాలో తిరుపతి క్షేత్రమున జరుపుటకు తీర్మానింపబడెను. కారణాంతరములవల్ల తిరుపతిలో ఈ సభజరుగుటకు అవకాశము లేకపోవుటవల్ల గుంటూరులో జరుపుటకు నిశ్చయింపబడినది.

ఈ మహాసభతోపాటు ద్వితీయ ఆంధ్రదేశ పత్రికా ప్రదర్శనము కూడ జరుగును. అతిత్వరలో ఆహ్వానసంఘ మేర్పడి కార్యకలాపము నిర్వహింపగలదు. మహాసభయు, పత్రికాప్రదర్శనమును రాబోవు జూలై నెల మొదటివారమునందు జరుపుటకు నిశ్చయింపబడినది. మహాసభాధ్యక్షు ప్రారంభికులయొక్కయు ప్రదర్శనాధ్యక్షు ప్రారంభికులయొక్కయు పేర్లు త్వరలో ప్రకటింపబడును. సోదర పత్రికాసంపాదకులెల్లరు మహాసభకు విచ్చేసియు, పత్రికాప్రదర్శనమునకు పత్రికలను బంపియు సభలు జయప్రదముగ జరుగుటకు సకలవిధముల సహాయపడగలరని విశ్వసించుచున్నాను.

గాంధిజీ జిన్నాకువ్రాసిన ఉత్తరం

మే 30 వ తేదీన ఏలూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గసమావేశం అనేక ముఖ్య విషయములపై తీర్మానాలు చేసి, గాంధిజీ, జిన్నాకు వ్రాసిన ఉత్తరాన్ని అందకుండా చేసినందులకు ప్రభుత్వచర్య నిరసించిరి. (ఆ వి)

అడుగులాడల నడుపరించి ఆంధ్రోద్యమమును పాగించుచో అతిశ అమూల్య జీవనము సార్థకమగునని నెపుపహాసించుచున్నాను.

పరమేశ్వరు డాతని యాత్మకు శాంతి నొసంగుగాక.

యస్. యస్. యల్. సి. పరీక్ష

ఆంధ్రజిల్లాల ఫలితాలు

మదరాసు, జూన్ 1:—

ఇటీవల జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్షలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాల తరగతులలో చేర అర్హులని నిర్ణయింపబడిన వారి నెంబర్లు కొన్ని నిన్న ప్రకటింపబడెను. మిగత నెంబర్లు ఈ దినవ ప్రకటింపబడినవి.

7624 7627 7628 7629 7630 7632
7634 7635 7636 7637 7638 7639
7640 7644 7645 7646 7648 7651
7652 7654 7655 7656 7659 7660
7666 7667 7668 7671
7686 7688 7693 7697 7699 7702
7704 7709 7714 7715 7716 7717
7718 7719 7723 7724 7725 7730
7731 7732 7733 7734 7735 7736
7739 7741 7743 7745 7746 7749
7750 7751 7752 7754 7755 7758
7759 7760 7761 7762 7763 7764
7765 7766 7767 7768 7769 7770
7771 7772 7773 7774 7775 7776
7777 7778 7779 7780 7781 7782
7783 7784 7787 7793 7794 7798
7799 7802 7803 7805 7807 7808
7810 7812 7814 7815 7816 7817
7820 7821 7826 7827 7828
7830 7833 7834 7837 7840
7841 7842 7843 7845 7846
7847 7849 7854 7855 7857
7871 7886 7890 7891 7893
7894 7896 7898 7903 7916
7919 7924 7925 7926 7927 7929
7930 7932 7933 7936 7937 7938
7945 7946 7947 7951 7952 7957
7959 7961 7963 7964 7965 7966
7968 7969 7971 7973 7979 7982
7984 7986 7987 7989 7991 7993
7994 7996 7997 7998 7999 8000
8001 8002 8003 8004 8005 8006
8007 8009 8010 8011 8013 8014
8016 8020 8021 8027 8029 8036
8037 8038 8039 8040 8041 8042
8043 8044 8045 8050 8051 8053
8054 8055 8057 8059 8060 8062
8064 8065 8066 8067 8068 8070
8072 8073 8074 8076 8078 8080
8081 8083 8084 8085 8086
8090 8091 8092 8093 8094 8095
8096 8098 8100 8101 8104
8105 8106 8107 8108 8119
8120 8122 8123 8130 8131
8133 8134 8139 8142 8144 8147
8150 8152 8153 8154 8155 8156
8157 8159 8160 8161 8162 8166
8170 8171 8172 8179 8181 8182
8184 8185 8186 8189 8190 8191
8196 8200 8201 8202 8205 8206
8210 8212 8215 8216 8217 8218
8219 8221 8222 8223 8224 8227
8228 8232 8236 8238 8239
8240 8242 8244 8246 8252
8253 8254 8255 8257 8258
8259 8260 8261 8263 8264 8265
8267 8269 8274 8275 8280 8281
8283 8284 8286 8287 8288 8289
8290 8291 8292 8293 8296 8301
8302 8303 8304 8312 8313 8314
8315 8316 8317 8319 8322 8323
8324 8325 8326 8327 8328 8330
8332 8333 8334 8335 8336
8337 8338 8339 8340 8341
8342 8347 8348 8349 8352 8353
8355 8356 8357 8359 8361 8362
8363 8364 8366 8372 8373 8374
8375 8376 8377 8378 8379 8380
8381 8382 8383 8384 8386 8388
8389 8391 8392 8394 8399 8402
8403 8404 8405 8407 8408 8409
8411 8413 8414 8415 8416 8417
8418 8419 8420 8422 8423 8424
8428 8430 8432 8433 8434 8438
8439 8442 8443 8444 8445 8446
8447 8448 8449 8450 8452 8453
8467 8470 8471 8475 8476 8477
8487 8488 8491 8496 8499 8501
8502 8510 8511 8512 8513 8519
8522 8523 8527 8533 8534 8535
8537 8541 8545 8549 8551 8552
8555 8556 8563 8566 8568 8573
8576 8577 8583 8587 8589 8590
8591 8592 8594 8595 8596 8598
8599 8601 8604 8605 8611 8615
8616 8617 8618 8619 8620 8621
8622 8623 8624 8625 8626 8627
8628 8629 8630 8631 8632
8633 8634 8635 8636 8638
8639 8640 8642 8643 8650
8654 8657 8658 8659 8660
8665 8671 8672 8681 8682 8685
8686 8695 8697 8698 8700 8701
8706 8709 8713 8714 8716 8718
8719 8722 8723 8724 8725 8726
8728 8729 8730 8737 8740 8743
8745 8749 8761 8767 8769 8770
8772 8774 8775 8783 8789 8790
8791 8793 8794 8798 8801 8802
8805 8807 8809 8810 8813 8815
8817 8818 8820 8821 8825 8827 8828
8829 8830 8831 8836 8837 8838 8839
8848 8851 8856 8857 8865 8866 8869
8870 8871 8873 8874 8877 8878 8880
8883 8885 8886 8889 8890 8891 8897
8894 8897 8899 8900 8901 8904 8906
8907 8910 8912 8918 8914 8918 8919
8920 8921 8922 8923 8924
8934 8937 8938 8939 8941 8942 8943
8945 8947 8948 8954 8955 8956 8957
8958 8960 8965 8975 8977 8980 8988
8982 8983 8985 8986 8988 8989 8990
8992 8998 8997 8998 9000 9001 9003
9004 9005 9006 9007 9013 9017 9018
9019 9020 9021 9022 9023 9024 9027 9028
9030 9033 9034 9037 9042 9044 9045
9047 9050 9056 9058 9059 9063 9064
9068 9069 9071 9072 9076 9077 9078
9080 9082 9083 9084 9087 9088 9089
9091 9092 9093 9094 9095 9096 9097
9100 9103 9104 9112 9113
9116 9118 9120 9121 9124
9126 9132 9136 9137 9138
9141 9144 9145 9147 9149 9150 9158
9154 9155 9156 9166 9167 9168 9169
9170 9172 9178 9179 9180 9181 9182
9185 9186 9187 9188 9189 9190 9195
9197 9208 9211 9213 9214 9215 9228
9229 9233 9234 9236 9247 9249
9255 9256 9257 9260
9265 9267 9276 9284 9285 9286 9287
9289 9290 9293 9294 9295 9296 9299
9301 9308 9308 9310 9311 9312 9318
9314 9315 9316 9319 9320 9322 9323
9325 9326 9338 9348 9350 9351 9354
9355 9357 9360 9364A 9382 9383 9386
9386 9387 9388 9393 9395 9400
9404 9405 9408 9410 9411 9416 9418
9419 9422 9423 9427 9429 9430 9433
9435 9437 9439 9441 9445 9447 9449
9449 9450 9451 9455 9456 9457 9458
9462 9465 9467 9468 9469 9470 9471
9472 9477 9479 9480 9481 9482 9483
9485 9487 9488 9489 9491 9492 9494
9496 9498 9499 9500 9510
9518 9517 9519 9520
9546 9550 9551 9553 9554 9555 9556
9557 9558 9559 9560 9561 9562 9563
9565 9567 9577 9578 9583 9586 9587
9590 9594 9595 9599 9607 9609 9610
9611 9621 9622 9630 9631 9635 9640
9642 9644 9646 9647 9651 9654 9656
9659 9660 9661 9662 9667 9670 9677
9679 9682 9684 9689 9691 9693 9696
9694 9698 9701 9702 9704 9705 9708
9710 9719 9720 9721 9722 9723 9725
9726 9731 9738 9741 9742 9743 9744
9747 9748 9749 9754 9757 9758 9759
9760 9761 9762 9764 9766 9776
9779 9781 9782 9783 9784
9785 9790 9795 9796 9797
9800 9802 9803 9805 9807 9810 9813
9819 9825 9830 9841 9842 9846 9848
9850 9851 9853 9857 9858 9859 9860
9861 9862 9863 9864 9866 9870 9872
9873 9874 9875 9877 9878
9883 9884 9888 9889 9890
9902 9903 9907 9908 9913 9914 9916
9917 9919 9921 9925 9926 9927 9928
9929 9930 9931 9932 9933.

విదేశధరలు

లండను వెండి బంగారు

	లండను, జూన్ 1:— కడపటి ధర	నేటిధర
బండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బోన్సు బార్ బంగారు	పా. 8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

	లండను, జూన్ 1:— వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,,	పా 261¼	261¼
మలాంచేసిన డోరియా రేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి)	పా 25⅞	25⅞

లండను మారకము

	లండను, జూన్ 1:— కడపటి ధర	నేటిధర
తంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¼	4.03¼
,, మాడ్రిడ్	40.8	40.8
,, మాంట్రీల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.8/17.4	17.8/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

లండను ధాన్యాలు

	లండన్, జూన్ 1:— వెనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను	1-కి	
	మే-జూను	జూన్-జూలై
,, ,,	22-10-0	22-10-0
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం	పా 38-10-0	38-10-0
అవిశెగింజలు కలకత్తా టన్ను	1-కి	
,, ,,	32-15-0	32-15-0
పసుమగింజలు ,,	34-0-0	34-0-0
ఆముదపు గింజలు		
,, బొంబాయి	40-0-0	40-0-0
,, కలకత్తా	40-0-0	40-0-0
కోరమాండలు వేరుసెనగపప్పు		
మరకో ఒలిచింది టన్ను	1-కి	
పశ్చిమ కోస్తాసరకు	పా 43-0-0	43-0-0
తూర్పుకోస్తాసరకు	పా 42-10-0	42-10-0

మదరాసు రేడియో

(3-6-1943)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 నం. స్వగతం. 7-40 నం. రికార్డులు. 7-50 నం. తమిళమున వార్తలు. 8-0 నం. రికార్డులు. 8-15 నం. ఆంగ్లమున వార్తలు. 8-30 నం. యస్. మాణిక్యం విజయరంగం (ఫీడేలు) 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. యస్. మాణిక్యం విజయరంగం (ఫీడేలు) 1-30 నం. ఆంగ్లమునవార్తలు. 1-40 నం. రికార్డులు. 2-0 నం. తమిళమున వార్తలు. 2-5 నం. పాట. 2-10 నం. ఆర్. నరసింహశాస్త్రి (గాత్రం) 2-30 నం. తమిళ విద్యావిషయిక కార్యక్రమం. 3-0 నం. రికార్డులు. 3-30 నం. ముగింపు.

సాయంకాలం: 4-30 నం. టి. యస్. జ్ఞానాంబాళ్ (గాత్రం) 5-0 నం. యువజనోపయోగపు సంగీతం. 5-30 నం. ఏ. జి. ఆర్. విద్వాంసుడు (మురళి) 5-15 నం. యం. యస్. కృష్ణమూర్తి అయ్యరు (గాత్రం) 5-15 నం. రికార్డులు. 6-30 నం. ఆంగ్లమున వార్తలు. 6-40 నం. వాణీ జయ వార్తలు. 6-45 నం. జంత్రప మ్మేళనం. 7-0 నం. బలేరస్యా తమిళమున ప్రసంగం. 7-10 నం. టి. యస్. జ్ఞానాంబాళ్ (గాత్రం) 7-35 తమిళమున వార్తలు. 7-45 నం. ప్రబంధ నాయికలు-సత్యం (తెలుగు) 8-0 నం. డాక్టర్ శ్రీరామమూర్తి (గాత్రం) 8-20 నం. లయచిత్రం. 9-15 నం. స్థానిక ప్రకటనలు. 9-20 నం. ఆంగ్లమున వార్తలు. 9-30 నం. బి. బి. సి. వార్తలు. 10-0 నం. మదరాసు 2 లో బలె. 10-30 నం. ముగింపు.

మదరాసు 2. 48 73; 41-27 మీటర్లు. ఉదయం: 7-30 నం. నుండి 7-40 నం. వరకు మదరాసు 1 లో బలె. 7-40 నం. తెలుగులో వార్తలు. 7-50 నం. రికార్డులు. 8 నుండి 9 నం. వరకు మదరాసు 1 లో బలె. 9-0 నం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 నం. నుండి 2 నం. వరకు మదరాసు 1 లో బలె. 2 నం. పాట 2-5 నం. తెలుగులో వార్తలు. 2-10 నం. నుండి 3-30 నం. వరకు మదరాసు 1 లో బలె. 9-0 నం. ముగింపు.

సాయంత్రం: 4-30 నం. నుండి 5-30 నం. వరకు మదరాసు 1 లో బలె. 5-30 నం. గానలహరి. 5-45 నం. నుండి 6-15 నం. వరకు మదరాసు 1 లో బలె. 6-15 నం. లోకవార్తలు. (మళయాళం) 6-22 నం. కాలచక్రం. (కన్నడం) 6-30 నం. నుండి 7-0 నం. వరకు మదరాసు 1 లో బలె. 7-0 నం. టి. యస్. జ్ఞానాంబాళ్ (గాత్రం) 7-10 నం. గ్రామీయోత్సవ కార్యక్రమం (తెలుగు). 7-45 నం. నుండి 9-20 నం. వరకు మదరాసు 1 లో బలె. 9-20 నం. విరామం. 9-30 నం. రికార్డులు. 9-45 నం. నుండి 10-0 నం. వరకు మదరాసు 1 లో బలె. 10-0 యం. యస్. కృష్ణమూర్తి అయ్యరు (గాత్రం) 10-30 ముగింపు.

రాకపోకలు

మదరాసు, జూను 2:—

అసిస్టెంటు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు రావు బహదూర్ టి. వి. సంజీవపిళ్లగారు సర్ హెచ్. పి. మోడీగారు నిన్న రాత్రి ఉదకమండలమునకు, ఇ. యం. గాన్ గారు బెంగుళూరుకు వెళ్లిరి.

ఇన్కంటాక్సు కమిషనరుగా శ్రీ కే. ఆర్. కే. మీనన్ గారి బదులు నియమింపబడిన శ్రీ పి. సి. పధిగారు నిన్న రాత్రి బొంబాయి నుండి నెన్నపురికి వచ్చిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 2:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
కొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	88-0-0
,, ,, ,,	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి పెద్దరకం	స్టాకులేదు
టిన్నుపెల్లర్	182-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	220-0-0
చక్కెర	
కాకినాడ	44 8-9 44-12 9

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 2:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
కొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	88-0-0
,, ,, ,,	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి పెద్దరకం	స్టాకులేదు
టిన్నుపెల్లర్	182-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్	
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	220-0-0
చక్కెర	
కాకినాడ	44 8-9 44-12 9

వేలంనోటీసు

కోటిల్లితాణా మరతాళిరు లంక భూములు, కొత్తలంకలు జూను 21, 22, 23 తేదీలలోను, కోటిపల్లి జూను ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. కౌలలయు టెన్డర్లకు శ్రీ యస్. కలక్టరువారికి గాని, ఆసిస్టెంటువారికి గాని వ్రాయవలెను.

(సం.) కె. యస్. అనంత రామన్,
యెస్టేటు కలెక్టరు, విజయనగరం

టెండరు నోటీసు

గుంటూరు మ్యునిసిపాలిటీలో 1943-44 సంవత్సరమునకు పెయ్యలకు సిన గోడ్డుపనులకు సీలువేయబడినటువంటి టెండర్లను యీజనమున సంతరము చేసినవారు తమ ఆఫీసులో 14-6-43 తేదీనవారము మధ్యాహ్నము 12 గంటలకు తీసుకొనవలెను. ఫారము 1-కి రు 3/- చొప్పున టెండరు ఫారములు మ్యునిసిపల్ యింజనీరుగారిదగ్గరనుండి కొని పదరు ఫారములమీద టెండర్లు దాఖలు చెయ్యవలెను. టెండరుడిపాజిట్టు రు 1200/-లు. గోడ్డుపనులకు సరించిన నిబంధనలు, మరతులుమరియు ఆఫీసువుండే యేరోజునైనా మ్యునిసిపల్ యింజనీరుగారిదగ్గరనుండి పొందవచ్చును.

మ్యునిసిపల్ ఆఫీసు గుంటూరు 29-5-43 } (సం) ఎస్. కృష్ణయ్య శెట్టి కమీషనరు.

టిన్నులు, డ్రమ్ములు

మంచి స్థితిలో వున్న సెకండ్ హ్యాండ్ టిన్నులు, డ్రమ్ములు విశేషముగా కావలెను. మద్రాసు లేక కాట్పాడి యస్. ఒ. ఆర్. కు కనీసపుధరలను తెలుపుమనుగడకు దొంతి రోరికేక వ్రాయగోరెదను.

అపోసియేటెడ్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్.
9, మౌంట్‌రోడ్, మద్రాసు.

ఉచితము

డిజైను, కళాకాంతులలో స్వచ్ఛమైన బంగారానికి తీసిపోనటువంటి, మామ్యాగోల్డు ఆభరణాలను మీతీరికసమయంలో అప్పుడప్పుడు రూ. 10 లు సంపాదించుకొనండి. పరిశ్రమ ఫ్యావనోపయోగం నాలుగుసూటాంపులు పెట్టుకు, పోస్టేజి, ప్యాకింగులకు రు 0-11-0 ల స్టాంపులు పంపువారికి సప్లయి చేయబడును. ఏజన్సీవరతులు, క్వాటలాగు ఉచితము. F-1(2-85)

FEDERAL INDUSTRIES,
(A. P.) P. B. 330, Lahore.

మీ వెంట్రుకలను కాపాడుటకు మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనుటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కళ్లు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిఫైండు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది. నెం. 1

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును
అన్నిచోట్ల దొరకును.
హోల్ సేలర్లు:
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బ



బెజవాడ ఆంధ్ర రైసు మిల్సు సంఘమువారు నూతనముగా మునిసిపలు చేర్మనుగా ఎన్నుకొనబడిన డా॥ డి. గోవిందరాజులుగారికి సన్మానపత్ర మిచ్చినపుడు తీయబడిన ఛాయాపటము.

సార్వభౌముని జన్మదిన బిరుదములు

చెన్నరాష్ట్రి బిరుదాంకితులు

న్యూఢిల్లీ, జూన్ 2:—

సార్వభౌముని జన్మదినం సందర్భమున ఈ క్రింది జన్మదిన బిరుదములు గెజిటులో ప్రకటింపబడెను.

జి. సి. ఎస్. ఐ.

మహారాజా శ్రీ కేశవవర్మగారు కొచ్చి మహారాజా.

సి. ఐ. ఇ.

రావు॥ కా॥ జి. పి. మర్సి, ఏ. ఆర్. సి. వెట్టులేక్, ప్రభుత్వ అభివృద్ధి శాఖ కార్యదర్శి, రిచర్డ్ డేలీస్ టీక్ మెకానికలు ఇంజనీరు యం. యస్ యం. రైల్వే, శ్రీ వి. యల్. ఎతిరాజ్ పబ్లికు ప్రాసిక్యూటర్లు.

సి. బి. ఇ. (సివిలు డివిజను)

టి. బ. వి. మణ్యుగ మొదల్యారు దుబాష్, మదరాసు.

ఓ. బి. ఇ (సివిలు డివిజను)

డబ్ల్యూ. టి. బ్రయాంట్, విలియం మాస్లీన్, మదరాసు యూనివర్సిటీ రిజిస్ట్రారు, సి. జి. పండిట్ కింగ్ ఇన్‌స్టిట్యూటు డైరెక్టరు, శ్రీ వి. శేషశాయి అయ్యరు తిరుచినాపల్లి.

యం. బి. ఇ. (సివిలుడివిజను)

ఎ. హెచ్. సదరన్, హెచ్. జి. పి. ఒర్ స్టర్మాన్సు, కోలాండు రైల్ యం. ఇ. టి. మదరాసు.

బ్రిటిషు సామ్రాజ్య పతకం (సివిలుడివిజను)

యస్. జే. పి. ఆండ్రూస్, మేనేజరు సి. ఐ. డి. శాఖ మదరాసు.

దివాన్ బహాదూరు

రావు॥ బి॥ సి. పి. కరుణాకరమీనన్, రావు॥ బి॥ పి. వెంకటరమణరావునాయుడు, డా॥ కే. ఆర్. రామనాథన్ గౌ॥ రా॥ బి॥ కే. గోవిందాచారిగార్లు.

ఖాన్ బహాదూరు

ఖాన్॥ సా॥ ఖాజా యుసిఉద్దీన్ హుసేన్ సాహెబు (జిల్లా పోలీసు సూపర్నెంటు) అబ్దుల్ సాహెబు దక్షిణ కనరా జిల్లా సెషన్సు జడ్జి, కే. మహ్మద్ సాహెబు, దక్షిణ మలబారు జిల్లా విద్యాధికారి, జనాబ్ ఖా॥ సా॥ పిచ్చిరేలరు సరపుదీన్ సాహేబు పబ్లికు ప్రాసిక్యూటరు తిరుచినాపల్లి.

ఐ. యస్. ఓ. (కంపానియన్)

ఏ. జే. గవ్వాల్వస్ కన్నమూరు సెంట్రల్ జెయిలు సూపర్నెంటు.

కైజరీ హింద్ (బంగారుపతకం)

గౌ॥ లేడీ హోప్ గారు (మద్రాసు గవర్నరు భార్య) జి. ఎస్. స్కడ్డర్ గారు.

కైజరీహింద్ (వెండిపతకం)

మిస్. సి. ఎం. కాలెన్నా, మిస్ హెలీనావిల్సు సదర్లాండు లెవరెండు క్వాసెన్ జి. టి. సెల్విన్ (పాల్కగోట కాలేజి ప్రిన్సిపాలు) రావు॥ ఎడ్వర్డు వాకరు (సాల్వేషను ఆర్మీ)

కైజరీ హింద్ (తామ్రపతకం)

మిసెస్ లక్ష్మి సచ్చిదానందం (డాక్టరు కాకినాడ) మిసెస్ రాజం శివరామకృష్ణన్ (కర్నూలు జిల్లాజడ్జి శివరామకృష్ణన్ భార్య) శ్రీ సి. కప్పస్వామి నాయరు హెల్తు ఇన్‌స్పెక్టరు మదరాసు. శ్రీ జే. ఎస్. శర్మ కడప మునిసిపలు హైస్కూలు రిటైర్డు సీనియరు తెలుగు పండితుడు.

రావుబహాదూరు

శ్రీ బి. వెంకట్రాయులు నాయుడు జమీందారు ఉత్తరవల్లూరు పంగిడిగూడెం.

రావు॥ సా॥ కే. గోవిందనాయకరు ఇన్‌స్పెక్టింగు అసిస్టెంటు కమిషనరు ఇన్కంటాక్సు మద్రాసు.

ఖాన్ సాహేబు

షేక్ మహ్మద్ అబ్దుల్ సత్తార్ సాహేబు తాత్కాలిక పోలీసు డిప్యూటీ సూపర్నెంటు, షేక్ మహ్మద్ ఇస్మేల్ సాహేబు జిల్లా విద్యాధికారి, మహ్మద్ అబ్దుర్ రహీముసాహేబు, గుంతకల్లు.

రావుసాహేబు

శ్రీ టి. శ్రీనివాస అయ్యంగారు డిప్యూటీ కలెక్టరు పి. యస్. పిళ్ల తహసీల్దారు మన్నారుగుడి.

మోటారు టైరుల సప్లై

విమర్శలకు ప్రభుత్వం జవాబు

మదరాసు, జూన్ 1:—

మోటారుటైరుల సప్లయి గురించి ఒక మదరాసు పత్రికలో గానింపబడిన విమర్శయందలి పొరబాటులను దిద్దుటకై మదరాసు ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మోటారుకారుటైరులు రాష్ట్రంలో చాలినన్ని లేకుండుటకు మదరాసు ప్రభుత్వంవారే బాధ్యులని ఆ వ్యాసమునందు ఆరోపణచేయబడెను. మోటారు టైరుల కంట్రోలు అధికారం ఇండియా ప్రభుత్వంవారి చేతుల్లోనుండి. వారిరాష్ట్రాంసివిలువాడుకకు కోటా నిర్ణయించిరి. తగినన్ని టైరులు లేనపుడు కొన్ని బండ్లు నిలచిపోకతప్పదు. కావున అత్యావశ్యకమయిన మార్గములందు మోటారు సర్వీసులను కొనసాగించాలి, ఆప్రధానమైన మార్గాల తగ్గించాలి. సగం కారులు బస్సులు నిలచిపోయిన వనుట సరికాదు. 3800 బసులు సాలారంభమున పనిచేయుచుండ 480 టైరులు లేకనిలచిపోయినవి. వాటిలో పెక్కింటినితిరిగిలా రీలు కత్యావశ్యకమగు పనులు చేయించుటకు మార్పు చేయు యత్నములు జరుగుచున్నవి.

ఇట్టి పరిస్థితులలో కొంతమందికి యిబ్బందికలుగక తప్పదు. అయితే యేసర్వీసు ముఖ్యమయినదని, ఆలోచించాలి గాని, ఎవరు గొప్పవారో వారి సర్వీసులే కొనసాగుచున్నవనుకోరాదు. మోటారు బస్సుల వ్యాపారం చేస్తున్నవారంతా గొప్పవారనుకోరాదు. కొందరు ప్రత్యేకవ్యక్తులు అనేక కష్టాలు భరించి చాలని పెట్టుబడితో నడిపిస్తున్నారు.

మోటారు సర్వీసు లన్ని జిల్లా ప్రజలకు వుపయుక్తముగానే యున్నవి. కాని యిదివరకు సర్వీసులు 1/5 వంతుకి తగ్గిపోయిన వనుట సరికాదు. రాష్ట్రము మొత్తముపై యింతగా తగ్గిపోలేదు.

అధికారులు మోటారు సర్వీసుల యడల సానుభూతి లేకుండా వున్నారనుకోరాదు. పెట్రోలు టైరుల సప్లయి చాల తగ్గినందున, వున్నవి అతిజాగ్రత్తగా ప్రజలందరికి ఎక్కువ వుపయోగపడునట్లుగా చేయ ప్రభుత్వమువారు ప్రయత్నిస్తున్నారు.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పై సమితి యాజమాన్యమున సమితిభవనమునందు 3 వ తేదీ సాయంకాలం 6-0 గంటలకు శ్రీ వి. లక్ష్మీనారాయణగారు యం. ఏ. "ప్రాచీన ఆంధ్రులు-చరిత్ర" అనే విషయముపై ఉపన్యసించెదరు.

వి. యం. జయరావునాయుడు, తాత్కాలిక జిల్లా పోలీసు డిప్యూటీ సూపర్నెంటు యం. రాజరత్నం రిటైర్డు డిప్యూటీ కలెక్టరు, శ్రీనివాసరాఘవ అయ్యంగారు రిటైర్డు డిప్యూటీ కలెక్టరు ఏ. వెంకట్రామయ్య (ఆకోని) వి. సీతారామయ్య, వర్తకుడు గుంటూరు, సి. శివరామయ్య చౌదురీ అడ్వకేటు తెనాలి, డి. గోవిందరెడ్డి మదరాసు మెడికలు కాలేజి ప్రొఫెసరు కే. కే. నెనాయి హెల్తు ఆఫీసరు మదరాసు, టి. టి. రత్నసభాపతిపిళ్ల పబ్లికు ప్రాసిక్యూటరు ఇ. ఏ. వెంకటేశ్వరయ్యరు ప్రభుత్వ అసిస్టెంటు కార్యదర్శి ఇ. హెచ్. యస్. అబ్రహాము డిప్యూటీ కలెక్టరు వై. లక్ష్మీనారాయణరెడ్డి భూస్వామి గూడూరు, సి. నరసింహం బెజవాడ మునిసిపలు కమిషనరు ఏ. వెంకట్రామరెడ్డి భూస్వామి నెల్లూరు, డి. రామరావు పంతులు భూస్వామి నరసిపట్నం సి. సుందరరాజా మొదల్యారు, రిజర్వుబ్యాంకు మదరాసు.

రాజుగారి పోలీసు పతకం

రావు॥ సా॥ డి. యస్. గోపాలఅయ్యగారు, రావు॥ సా॥ జి. ఆర్. దేవరాజఅయ్యంగారు పోలీసు డిప్యూటీ సూపర్నెంట్లు.

ఇండియన్ పోలీసు పతకం

రావు॥ బి॥ జే. దేవసహాయం జిల్లాపోలీసు సూపర్నెంటు రంగారెడ్డి కర్నూలుజిల్లా పోలీసు ఇన్‌స్పెక్టరు, డి. వెంకటేశ్వరులు పోలీసు ఇన్‌స్పెక్టరు సి. ఐ. డి.

కాంగ్రెసు అభ్యర్థి సభలనిషేధం

శ్రీ రంగయ్యనాయుడుగారికి పోలీసు కమిషనరు జవాబు

మదరాసు, జూన్ 1:—

ఇండియా డిఫెన్సురూల్సు 56 ప్రకారం నిషేధింపబడిన కాంగ్రెసుసంస్థలసభ్యులు గాని ఆ సంస్థలపట్లసానుభూతిగలవారు గాని బహిరంగసభలు చేయరాదని పోలీసు కమిషనరుగారు ఉత్తరువు చేసియుండి. కేంద్ర శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థికి పోటీగా నిలచిన జస్టిసు అభ్యర్థి టి సుందరరావునాయుడుగారికి ప్రచారపుసభలు జరుపుటకు అధికారులు అనుమతించిరి. రంగయ్యనాయుడుగారు సభలు జరుపుకొనుటకు అనుమతి కోరగా "మీరు కాంగ్రెసు సంస్థలో సభ్యులవునో కాదో స్పష్టంగా చెపితేగాని ఉత్తరువు ఇవ్వజాలను"అని కమిషనరుగారు జబాబు వ్రాసిరి.

ఇందుకు రంగయ్యనాయుడుగారు ప్రత్యుత్తరమొసంగుచు, తాను కాంగ్రెసుపక్షతరపున నిలుచున్నందున ఆ ప్రశ్న అప్రస్తుతమని యు, సభలు కేవలంఎన్నికలకొరకే జరుగుచున్నవి గనుక 56 నిబంధన వర్తింపదనియు ప్రత్యర్థిసభల కనుమతించి తమసభలకు అనుమతింపకున్నచో కాంగ్రెసు అభ్యర్థి ఓడాలని ప్రభుత్వం యిష్టపడుతున్నట్లు తానెంచవలసియుండునని యు, తెలిపిరి. కమ్యూనిస్టు పార్టీవారు రంగయ్యనాయుడుగారి తరపున సభ చేయగోరగా వారికిని అనుమతి ఒసంగబడలేదు.

మదరాసులో బియ్యము కరువు

దుకాణాలవద్ద వేలకొద్ది ప్రజలు

మదరాసు, జూన్ 2:—

మదరాసు నగరములో బియ్యము దొరకుట కష్టముగా నుండి ప్రభుత్వమువారు లైసెన్సులు యిచ్చిన 350 దుకాణాలకు జనము వందలు వేలు వచ్చి దినమంతా వేచియుండి, కొందరు పట్టి చేతులతో వెనుదిరిగి పోవలసివచ్చుచున్నది. తాంబరము మున్నగు బయట గ్రామాలలో నివసించు సమస్తజనము కూడ వారు సాధారణంగా తెచ్చుకొను దుకాణాలలో సరకు లేక చాలా యిబ్బంది పడుచున్నారు. కొన్ని దుకాణాలవద్ద జనాన్ని సర్దుటకు పోలీసు సహాయము అవసరమయినదనియు, కొందరు స్త్రీలకు దెబ్బలు తగిలినవనియు తెలియుచున్నది. శిరసనాయిలు కూపనులుగలవారికే కొలతగ కొన్ని చోట్ల బియ్యం అమ్ముచున్నారు.

దీనంతకు కారణం, అధికారులు ఏర్పాటు చేసిన ప్రకారం సకాలమునకు పై జిల్లాలనుండి బియ్యం దిగుమతి కాకుండుటే అని తెలియుచున్నది. లైసెన్సుపొందిన బియ్యంవర్తకులకు వారానికి 7 బస్తాల చొప్పునే గత మూడువారాలందు సప్లయిచేయబడెను. కాని వారు వారానికి 40 బస్తాలేనా ప్రతిడిపోకు సప్లయి చేయుమని కోరుచున్నారు. వారంతా కలెక్టరువద్దకు రాయబారం పెడలగా, నాలుగు రోజులలో 5000 టన్నుల బియ్యం రాగలవని వారు చెప్పిరి. అప్పుడు దుకాణాలకు ఎక్కువ సప్లయిచేయబడును. ప్రస్తుతం కొన్ని చిల్లరదుకాణాలకు క్రొత్తసప్లయి అందినది. కొద్దిరోజులలో యీ ఒత్తిడి తగ్గునని తెలియుచున్నది.

ద ఇ. ఫిల్మ్ ఛేంబరు

దక్షిణ ఇండియా ఫిల్మ్ ఛేంబరు వార్షిక సమావేశము జి. రామబ్రహ్మంగారి అధ్యక్షతను మే 30 వ తేదీన జరిగినపుడు యీ దిగువవారు నూతన కార్యవర్గ సభ్యులుగ నెన్నకొనబడిరి.

అధ్యక్షులు—ఎస్. ఎస్. వాసనగారు. ఉపాధ్యక్షులు—బి. ఎన్. రెడ్డి, ఎల్లిసు ఆర్. వంకటను, వై. వి. రావు, వి. నాగయ్య. గౌ॥ కార్యదర్శులు—ఎ. రామయ్య, పి. ఆర్. నాయరు, కోశాధికారి—ఎం. సోమసుందరం.

మద్రాసు తూ॥ కోస్తాలో అమిత వర్షాలు

పంటలకు నష్టం

మదరాసు, జూన్ 1:—

మదరాసు ఆగ్నేయ కోస్తాప్రదేశములో మే 20 వ తేదీ పూర్వం అయిదురోజులుగా పెద్ద తుపాను అమిత వర్షాలు సంభవించెను.

ఈ వానలవల్ల చెంగల్పట్టు దక్షిణార్కాటు తంజావూరు జిల్లాలలో సుమారు ఒక పక్షము రోజుల వరకు రైలు, రోడు మార్గాలు చెడిపోయి రాకపోకలు సాగకుండెను. వేసవి సమయమున యింతకు పూర్వమెన్నడూ పడనంత వానలు చిదంబరం, కడలూరు, విల్లుపురం పాండిచేరి, వేలూరు, వాగపట్నం, షియాలి మున్నగు స్థలములలో అమితముగా కురిసెను. పంటలకు పశువులకు యీ వరదలవల్ల విశేషనష్టం కలిగెను.

మదరాసులో మొత్తంమీద 20 అంగుళాలవాన యీ రోజులలో పడెను. పెనుగాలి వీచుటవల్ల కొన్ని టెలిఫోను టెలగ్రాపు తీగెలు తెగిపోయెను. రాయపురం యితరపల్లపు కోస్తాప్రాంతాలు నీటిమయమయ్యెను. మే 18 వ నుండి ఎగ్మూరు స్టేషనుకు రైళ్లు రాకుండా మొన్న శనివారంనుండి మళ్ళీ బండ్లుసరాసరిగ నడుస్తున్నది. ఇందుకు యస్.ఐ. రైల్వేలో అనేకచోట్ల గండ్లుపడుటయే కారణం.

తుపాను వర్షాలవల్ల నష్టాలుగూర్చి జిల్లా కలెక్టరులనుండి నివేదికలు ప్రభుత్వానికి కొన్నిరోజులు అందునని ఎంచబడుచున్నది.

పూండి రిజర్వాయరునుండి రెడ్‌హిల్సుకు నీటిసప్లై

మద్రాసు, జూన్ 2:—

పూండి రిజర్వాయరు, మదరాసు నగరానికి నీటిసప్లయి కొరకుగాను కీ॥ శే॥ సత్యమూర్తిగారు తలపెట్టి 8. యీ వేసంగియందే లభించినట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

1942 అక్టోబరునుండి డిశంబరువరకు పడవలసినవానలు పడలేదు. కాని డిశంబరు 19 తేదీ పెద్ద వానపడింది. ఆ నాటి నీరు ఈ రిజర్వాయరునందలి రిస్యులేటరు నిలువచేయకుండినచో శామరపాకనదిగుండా సముద్రంలో కలసిపోయేదే. ఆనాడు 15.7 అడుగులనీరు నిలువచేసి డిశంబరు 27 తేదీలోగా చోలవరం చెరువుగుండా రెడుహిల్సులోకి పంపబడెను. మరల జనవరి (1943) 8 వ తేదీన నదిలో చిన్నవరద వచ్చెను. అదియూ, మూడోసారి జనవరి 10 వ తేదీన వరదయు అరికట్టి, ఆ నీరంతా రెడుహిల్సులోకి పంపబడెను. తరువాత ఏప్రేలువరకు వానలు లేవు. ఈ నీరంతా రెడుహిల్సులో నీటిని 4 అడుగులు ఎక్కువచేసెను. అనగా మదరాసు నగరానికి 8½ నెలలకు సరిపోవును. ఈ వేసంగిలో నగరానికి ఎట్టి యిబ్బందియు లేదు.

మద్రాసు సెలవుల హైకోర్టు

మాంబళంలో మాంసవిక్రయశాల నిర్మాణం

ఇంజంక్షను ఉత్తర్వుకు దరఖాస్తు

చెన్నపురి, జూన్ 1:—

మాంబళంలో సర్ త్యాగరాయ రోడ్డు శివజ్ఞానం రోడ్డులు కలియుచోట పాండి బజారులో కార్పొరేషనువారు మాంస విక్రయశాలను నిర్మించుచున్నారు. దానిని ఆపు చేయించవలసినదిగ సిటీ సివిల్ కోర్టులో దావా వేయుటకు పూర్వం ముందు దాని నాపించుటకు శ్రీ సుబ్బరాయశెట్టి, ముద్దుకృష్ణ అయ్యర్ గారలు తాత్కాలిక ఇంజంక్షనుకు మద్రాసు హైకోర్టులో శెలవలకోర్టు న్యాయమూర్తి న్యా॥ హాపెల్ యెదుట దరఖాస్తు దాఖలు చేసిరి. సదరు స్థలము బొనుప్లానింగు నిర్మాణస్థలములో మార్కెటు నిర్మాణమున కని నియోగించబడలేదనియు, ప్రజానివాసస్థలములకు మధ్య దీనిని నిర్మించుట తగదనియు వీరి వాదము. కార్పొరేషను వారికి నోటీసు ఇవ్వబడెను.

గుడివాడ కేసులో తీర్పు

ముద్దాయిలకు శిక్షలు

గుడివాడ, జూన్ 1:—

గుడివాడ కేసులో సబు డివిజనలు మేజస్ట్రేటు ప్రభాకరరావునాయుడుగారి తీర్పు చెప్పారు. ఈ కేసు 8 నెలలనుంచి విచారణ జరుగుతూ వుంది. ముద్దాయిలనందరిని అరెస్టుచేసిన తేదీమొదలు వారిని గుడివాడ సబుజయిలులోనే వుంచారు. ఈ కేసులో 15 మంది ముద్దాయిలలోను సి. హెచ్. ఆనందరావుగారిని వదలివేయవలెనని మేజస్ట్రేటు ఉత్తరువుచేశాడు. తక్కిన 14 మంది లోను కొందరికి రెండేళ్లున్ను కొందరికి మూడేళ్లున్ను కఠినశిక్ష వేశాడు. గోనుసంట్ల సుబ్రహ్మణ్యంగుప్తగారికి బి. క్లాసు యిచ్చాడు.

కుయ్యా సురప్పాడు నిర్మూలనం కేసులో కూడా యీ మేజస్ట్రేటే నలుగురు ముద్దాయిలకున్ను రెండేళ్లకఠినశిక్ష వేశాడు.

(స్వ. వి.)

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకువెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" మాకీసు ఎం. ఏ. రజిక్ కరాచి. "ఆసేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శరప్యాట్ వరిన్. "దీనికి సరియైనమందు లోకములో వేరలేదు." "హకీమ్ ఎ.ఎచ్. ఖాన్ జహంగిర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందునే మీకు గుణము గలుగనికో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేయుచున్నారు.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేవించుటకు ఒక మందును, పై పూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్తయౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్డరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కాప్టెన్ బి. హెచ్. భార్గవ ఐ.ఎం.ఎస్. రాజాఘాట్, (అస్సాం).

యిట్లా వ్రాశారు:—

సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంమీద విద్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను నా రోగులకు వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నాకసలు ఇండియాలోతయారు చేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/-

పై పూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, N W. R. PUNJAB.

దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

రు. 1000 లు పందెం!

గొప్ప పరిశోధన

ఈ ఉంగరాన్ని ధరించిన వారెవరైనా, తాను తలచిన కార్యం యెంత అసాధ్యమైనదైనా, తప్పక చేయకల్గును. ఎట్టి అపాయం, జబ్బునుండైనా కాపాడుతుంది. దుష్టగ్రహాలు యేమిచేయలేవు. ఈ ఉంగరాన్ని ధరించిన, విరోధులు కూడా, ఆప్తులుగామారి, ఒక్క క్షణం కూడా విడిచివుండలేకుండుదురు.

వెల రు. 1-15/-పోస్టేజి వేరు. గుణంలేదని ఋజువుచేస్తే వెల వాపసు యివ్వబడును.

SHRI MAHALAKSHMI JOTISH ASHRAM, Halka No. 22 (A. Pt.) Amritsar. 1 (2-82)

పెరోలుపై కల్లూరు సుబ్బరావుగారి విడుదల

మదరాసు, జూన్ 2:—

శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఎం. ఎల్. ఎ. (అనంతపూరుజిల్లా) 6 వారాలు పెరోలుపై విడుదల చేయబడిరి. పి. శివజ్ఞాన గ్రామణిగారుగూడ 15 రోజులు పెరోలుపై విడుదల చేయబడిరి.

ఆలూరు పంచాయతీబోర్డు

నెల్లూరు జిల్లాలో ఆలూరు పంచాయతీ బోర్డు జులయి 6 వ తేదీనుండి పునరుద్ధరింపబడును.

కొయ్యతిరగళ్లు ప్రభుత్వ ప్రచారము

మదరాసు, జూన్ 1:—

ధాన్యములో సత్తువ పోకుండా దంపించి, ఆరోగ్యకరముగా నుండేటటువంటి బియ్యము తయారు చేయించుకోవాలని ప్రచారము సాగించుటకుగాను రాష్ట్రములోనున్న 221 తాలూకా ఎగ్జిక్యూటివులు డిపోలకు చెరియొక్క కొయ్య తిరగలి రూ 6 చొప్పున ఖరీదు చేయునది సప్లయి చేయుటకు రూ 1300 ప్రభుత్వమువారు మంజూరు చేసిరి.

ఎ. ఆర్. శివస్వామయ్యరుగారు, చిత్తూరు జిల్లాబోర్డు ఇంజనీరుగ నియమింపబడిరి. అక్కడనున్న కె. వెంకయ్యచౌదరిగారు సెలవునుండిరాగానే తిరిగి ఆ వుద్యోగమునందే యుండుదురు.

అఖిల భారత వాతావరణం

పూనా, జూన్ 2:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు మే 28 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువప్రకటింప బడియున్నది.

అలహాబాదు	110	89	—
బొంబాయి	88	77	0.2
కలకత్తా	96	73	1.0
కాన్పూరు	112	87	—
కటకం	107	86	—
డార్జిలింగ్	—	—	—
ఢిల్లీ	111	93	—
డేరాడన్	102	82	—
జఖోబాబాద్	113	82	—
కరాచి	91	83	—
లాహోరు	105	89	—
లక్నో	110	87	—
మదరాసు	97	82	—
నాగపూరు	103	82	—
పాట్నా	95	79	—
పెషావరు	99	69	0.1
షిలాంగ్	—	—	—
సిమ్లా	81	65	—

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.